


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 218 | కర్నూలు | శనివారం సెప్టెంబర్ 06 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# 18నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

## గవర్నర్ నోటిఫికేషన్ విడుదల




అమరావతి,సెప్టెంబర్5(శ్రీచక్ర) : ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 18న ఉదయం 9 గంటలకు శాసనసభ ప్రారంభం కానుండగా అదే రోజు ఉదయం 10 గంటలకు శాసనమండలి ప్రారంభం కానుంది. సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనేది ఉభయ సభలు వివివిడిగా బీఏసీ సమావేశాలు నిర్వహించి నిర్ణయించనున్నాయి. అసెంబ్లీ సమావేశాలు18వ తేదీ ఉదయం 9 గంటలకు, కౌన్సిల్ సమావేశాలు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. మొదటి రోజు సమావేశం అనంతరం రెండు సభల బిఎసి సమావేశాలు జరుగుతాయి. ఆ రోజు సమావేశాల ఏజెండా, ఎన్ని రోజులు సభలు జరగాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు. ఈ సారి కూడా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాబోమని ఇప్పటికే వైసీపీ అధినేత జగన్ చెప్పారు. అయితే, వరుసగా 60 అసెంబ్లీ పని దినాలు హాజరుకానిపక్షంలో అనర్హత వేటు పడుతుందని ఇప్పటికే డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు వైసీపీ నేతల్ని హెచ్చరించారు.ఇలా ఉండగా, తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు- చేస్తున్నారు. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు- ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారు. సమావేశాల ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు- కూడా అయ్యన్న పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులకు సిఎం చంద్రబాబు అభినందనలు



అమరావతి,సెప్టెంబర్5(శ్రీచక్ర) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులందరినీ ప్రత్యేకంగా అభినందిస్తూ తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు సీఎం చంద్రబాబు. భావితరాల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న టీచర్లు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, ఉపాధ్యాయుడు, భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తూ జరుపుకునే పండుగ రోజు ఇది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆచరించి చూపిన ఆదర్శాల నుంచి స్ఫూర్తిని పొందుతూ ఎందరో మహానుభావులు ఉపాధ్యాయ వృత్తికి పునరంకితమవుతున్నారు. అదే అంకితభావంతో పని చేస్తూ ముందుతరాలకు మీరంతా మార్గదర్శులు కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అవసరాలకు తగ్గట్లుగా యూరియా

## సమన్వయం చేసుకుంటూ పంపిణీ చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు మంత్రి సూచన



అమరావతి,సెప్టెంబర్5(శ్రీచక్ర) :రాష్ట్రంలో యూరియా నిల్వలు తగిన్ని ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పంపిణీ, సరఫరాపై కృష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు, సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. యూరియా పంపిణీలో సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు అధిగమించాలన్నారు. భవిష్యత్ అవసరాల కోసం రబీ సీజన్‌కు 9.5లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. అధికారిక లెక్కలకు, గ్రౌండ్ లెవెల్‌లో ఉన్న యూరియా నిల్వలకు తేడా లేకుండా పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఉన్న యూరియా నిల్వల గురించిన వివరాలను అత్యవసరంగా అందజేయాలని కలెక్టర్లను కోరారు. కృష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో ఇబ్బందులు ఎక్కువగా వస్తున్నాయని వీటిపై త్వరితగతిన స్పందించి కలెక్టర్లు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుంచి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే విధంగా పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో రాష్ట్ర అధికారులు సమన్వయం చేసుకొని అనుకున్న సమయానికి యూరియా అందే విధంగా సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

## ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ

## పెట్టుబడుల ఆకర్షణకు సహకరించాలని వినతి



న్యూఢిల్లీ,సెప్టెంబర్5 (శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ- కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు లోకేష్. జీఎస్టీ స్లాబ్‌ల హేతుబద్ధీకరణ, సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో పెట్టు-బడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్‌లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ-, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్.. నాలుగు నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానమంత్రిని కలవడం విశేషం.

# లెక్చరర్‌గా కాదు.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పా

విజయవాడ, సెప్టెంబర్ 05(శ్రీచక్ర) : భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికి ఆదర్శప్రాయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతి రోజు తాను ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటానన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవంలో ఆయన పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. టీచర్లను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేమన్నారు. తాను కూడా టీచర్ కావాల్సిందన్నారు. లెక్చరర్‌గా చేరాలని యూనివర్సిటీ వీసీ తనను కోరారని తెలిపారు. లెక్చరర్‌గా కాదు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఆయనకు తెలిపానని చెప్పారు



# జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకు రాలేం

## ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి




న్యూఢిల్లీ,సెప్టెంబర్5 (శ్రీచక్ర) :మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రినిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవలపన్ను (జీఎస్టీ)స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు. తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

# 34 వాహనాల్లో మానవబాంబులు..

## బెదిరింపు మెసేజ్‌తో హైఅలర్ట్



ముంబై: (శ్రీచక్ర) ముంబైకి బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తమ య్యారు. ట్రాఫిక్ పోలీస్ వాట్సాప్ నెంబర్‌కు ఈ బెదిరింపులు వచ్చాయి. 34 వాహనాల్లో 400 కిలోల ఆర్డీఎక్స్ నగరంలోకి ప్రవేశించాయని, నగరం మొత్తాన్ని పేలుళ్లతో కుదిపేయనున్నామని పేర్కొంటూ బెదిరింపు సందేశాలువచ్చినట్టు పోలీసులు తెలిపారు. 'లష్కర్ ఏ జిహాదీ' అనే ఖాతా నుంచి ఈ బెదిరింపు వచ్చిందని, 14 మంది పాక్ ఉగ్రవాదులు ఇప్పటికే భారత్‌లోకిచొరబడినట్టు కూడా అందులో పేర్కొన్నారని వివరించారు.కాగా, బెదిరింపుసమాచారంతో ముంబై పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు బలగాలను అప్రమత్తం చేశారు. అన్ని కోణాల నుంచి విచారణ జరుపుతున్నారు. నగరంలోని కీలక ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరంచేశారు.బాంబ ునిర్వీర్యబృందాలు,డాగ్‌స్క్వాడ్‌లను మోహరిం చారు. అనుమానాస్పద వాహనాలను గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.మరో ఘటనలో, మహారాష్ట్రలోని థానే జిల్లాలో బాంబు బెదిరింపు చేసిన 43 ఏళ్ల వ్యక్తిని పోలీసులు సోమవారం నాడు అరెస్టు చేసారు. నిందితుడిని రూపేల్ మధుకర్‌గా గుర్తించినట్టు గవర్నమెంట్ రైల్వే పోలీసులు ) తెలిపారు. కల్వ రైల్వే స్టేషన్‌లో బాంబు పెట్టినట్టు ఆదివారం మధ్యాహ్నం 4 గంటలకు ఇతని నుంచి పోలీస్ హెల్ప్‌లైన్‌కు సమాచారం వచ్చింది. ఈ బెదిరింపు ఉత్తదే అని తేలింది.గత నెలలో గిర్‌గావ్‌లోని ఇస్కాన్ ఆలయానికి కూడా ఇలాంటి బాంబు బెదిరింపే వచ్చింది.

శ్రీచక్ర

శనివారం సెప్టెంబర్ 06 2025

# సంపాదకీయం

## కర్మ రిటర్న్స్...

రాజకీయాలు చేయవచ్చు కానీ.. ప్రత్యర్థి పార్టీలు లేకుండా చేయాలని.. వాటిని నిర్వీర్యం చేయాలన్న ప్రయత్నం అత్యంత ప్రమాదకరం. అది వికటిస్తే ఏ స్థాయిలో ఉంటుందో ఇప్పుడు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు తెలుస్తోంది. సొంత కుమార్తె కవిత ఆరోపణలతో కెసిఆర్ పార్టీ ఇప్పుడు సతమతం అవుతోంది. ఆ పార్టీ అసలు తెలంగాణలో నిలబడుతుందా? లేదా? అన్న అనుమానం కలుగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గౌరవప్రదమైన సీట్లను సాధించింది కేసీఆర్ పార్టీ. కానీ అక్కడకు ఎనిమిది నెలల వ్యవధిలోనే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కలేదు. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని ఆ పార్టీలో ప్రకంపనలు రేగుతున్నాయి. ఒకవైపు పార్టీ పతనం అవుతుండగా.. మరోవైపు ఆ కుటుంబం సైతం ప్రజల్లో చులకన అవుతోంది. అయితే ఈ విషయంలో కెసిఆర్ మాదిరిగానే జగన్ పరిస్థితి ఉంది.తెలంగాణలో తెలుగుదేశం పార్టీకనుమరుగైతే తప్ప తన పార్టీ బతకదని కెసిఆర్ కు తెలుసు. పోనీ తన మాటను గౌరవించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నైనా గౌరవంతో చూశారా అంటే అది లేదు. ఆ పార్టీని ఎంత దెబ్బతీయాలో అంతలా తీశారు. కాంగ్రెస్ పార్టీ నేతలతోనే కాంగ్రెస్కు వెన్నుపోటు పొడిపించిన ఘనత కూడా కెసిఆర్ కే దక్కుతుంది. అందుకే కర్మఫలం అనేది ఎవ్వరికీ విడిచిపెట్టదు. ఇప్పుడు కెసిఆర్ కు జరుగుతోంది అదే. ముందు ఆ పార్టీ బతుకుతుందా? లేదా? అన్నది చూడాలి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సైతం తెలుగుదేశం పార్టీని పూర్తిగా నాశనం చేయాలని చూశారు. ఆ పార్టీని దారుణంగా దెబ్బతీయాలని ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. చివరకు ఎన్టీఆర్ కూతురు, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ని నిండు సభలో అవమానించారు. తన సహచరులు దారుణ వ్యాఖ్యలు చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం కూడా చేయలేదు. అంతటితో ఆగకుండా చంద్రబాబును జైల్లో పెట్టించారు. అప్పటి కొందరు కేంద్ర పెద్దల సాయంతో తెలుగుదేశం పార్టీ లేకుండా చేయడానికి పన్నాగం పన్నారు. అయితే ఆయన ఒకటి తలిస్తే.. ప్రజలు ఒకటి తలచినట్టు.. తెలుగుదేశం పార్టీకి విజయం అందించి. జగన్మోహన్ రెడ్డి పన్నాగాన్ని తిప్పికొట్టారు ప్రజలు. అయితే ఇప్పుడు కర్మఫలం జగన్మోహన్ రెడ్డికి సైతం విడిచిపెట్టడం లేదు. ఏ పార్టీని నాశనం చేయాలని చూశారో.. ఏ కూటమి పార్టీలను తక్కువ చేసి మాట్లాడారో.. మీరు నా వెంట్రుక కూడా పీకలేరు అన్నారో.. ఇప్పుడు అదే జరిగింది. కర్మఫలం అనేది జగన్మోహన్ రెడ్డికి వెంటాడడం ప్రారంభించింది.తెలంగాణలో కేసీఆర్కు కాళేశ్వరం ప్రాజెక్ట్.. ఏపీలో జగన్మోహన్ రెడ్డికి మద్యం కుంభకోణం.. ఈ రెండు ఇప్పుడు వెంటాడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో కాసులు కొల్లగొట్టారు నాటి పాలకులు. మద్యం కుంభకోణంలో 18 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయాన్ని పక్కకు తప్పించారు. అందుకే ఇప్పుడు ఏ పార్టీలు నిర్వీర్యం కావాలని కోరుకున్నారో.. ఇప్పుడు అదే పార్టీలు కర్మఫలం రూపంలో వెంటాడుతున్నాయి. కర్మ ఫలం అంటే ఇప్పుడు సరికొత్త నిర్వచనంగా కెసిఆర్, జగన్మోహన్ రెడ్డిలను చూపిస్తున్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ప్రాంతీయ పార్టీల జోలికి పెద్దగా వెళ్లదు. తమ పార్టీలో విలీనం చేసుకునేందుకు ప్రయత్నించదు. అవసరమైన సమయంలో ప్రాంతీయ పార్టీలకు చెందిన రాజ్యసభ సభ్యులను తమ పార్టీకి చేర్చుకుంటుంది కానీ, దేశంలో ప్రాంతీయ పార్టీలను తనలో విలీనం చేసుకునే ప్రయత్నం చేయదు. ఎందుకంటే బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆ రాష్ట్రాల్లో ఎక్కువ శాతం ఓట్లు కలిగి ఉంటాయి. జాతీయ పార్టీలకు మించి ప్రాంతీయ పార్టీలకు ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంటుంది. అందుకే వాటిని భయపెట్టో, బతిమాలో తమకు మద్దతును తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది తప్ప విలీనం అన్న ప్రశ్నే ఉత్పన్నం కాదన్నది ఇప్పటి వరకూ జరిగిన రాజకీయ పరిణామాలు చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది... మహారాష్ట్రలో కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో భయపెట్టి శివసేనను చీల్చింది. అదే సమయంలో పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ జోలికి పోలేదు. ఇక ఢిల్లీలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై కేసులు బనాయించి జైల్లోకి తోసి ఢిల్లీలో అధికారంలోకి రాగలిగింది. అదే సమయంలో తమిళనాడులో డీఎంకే జోలికి కూడా పోలేదు. అక్కడ అన్నా డీఎంకేతో పొత్తు పెట్టుకుంది. ఇప్పుడు విజయ్ పార్టీతో పొత్తుకు ప్రయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోనూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలతో కూటమితో ఉన్నప్పటికీ అక్కడ కూటమికి ప్రత్యర్థిగా ఉన్న జగన్ జోలికి బీజేపీ వెళ్లడం లేదు. జగన్ మద్దతు ఎప్పటికైనా తమకు అవసరమని భావించడంతోనే పదకొండు నెలల నుంచి జగన్ పై ఉన్న కేసులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. తాజాగా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని కూడా అదే రకంగా దారికి తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది. అవసరమైతే పొత్తు పెట్టుకోవడం లేకుంటే తమకు అవసరమైన సమయంలో మద్దతు ఇచ్చేలా వ్యవహరిస్తుందే తప్ప తన పార్టీలో విలీనం చేసుకునే ప్రయత్నం చేయదు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఒంటరిగా పోటీ చేయాలని బీజేపీ గట్టిగా భావిస్తుంది. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని ఇప్పటికే నేతలు స్పష్టం చేశారు. కానీ, తెలంగాణలో కేసీఆర్ ను కాని బీజేపీ తమకు వ్యతిరేకంగా మలచుకోదు. జగన్, కేసీఆర్ లు కాంగ్రెస్ కు శత్రువులు కావడంతో తమకు మిత్రులుగానే చూడాలనుకుం టుంది. అదే బీజేపీ స్ట్రాటజీ. రానున్న కాలంలోనూ ఏపీ, తెలంగా ణలలో అలాగే ఆ పార్టీ రాజకీయంగా అడుగులు వేయనుంది. అందుకే జగన్, కేసీఆర్ లకు వచ్చే ముప్పు లేదన్నది వాస్తవం

## నేడు పల్లెకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించండి

**79 మంది స్పెషల్ ఆఫీసర్ ల నియామకం**

**ఆయా అధికారులకు నిర్దేశించిన గ్రామాన్ని సందర్శించి తనిఖీలు చేపట్టాలి**

**స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు సంబంధించి సమాచారాన్ని త్వరితగతిన పంపాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, సెప్టెంబర్ 05 ( శ్రీచక్ర): గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు రూపొందించిన "పల్లెకు పోదాం" కార్యక్రమాన్ని శనివారం నుండి ప్రారంభించడం జరుగుతోందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్పెషల్ ఆఫీసర్స్, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు,మున్సిపల్ కమిషనర్లు తదితరులతో పల్లెకు పోదాం, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలను బాగు చేయాలన్న సత్సంకల్పంతో పల్లెకు పోదాం"వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇందుకోసం 79 మంది జిల్లా అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామని, జిల్లాలో ప్రతి మండలంలో 3 గ్రామాల చొప్పున 79 గ్రామాలను ఎంపిక చేశామని, 79 మంది అధికారులు 79 గ్రామాలకు సందర్శిస్తారని, వీరు ఏ గ్రామానికి వెళ్లాలి అనే సమాచారాన్ని ఇప్పటికే అధికారులకు తెలియచేశామన్నారు. వీరంతా శనివారం ఉదయం 9 గంటలకు నిర్దేశించిన గ్రామానికి చేరుకొని, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు హాస్పిటల్, హాస్టల్ తదితర ప్రభుత్వ సంస్థలు ఎలా పనిచేస్తున్నాయి, తాగునీరు పరీక్షిస్తున్నారా, సక్రమంగా సరఫరా అవుతోందా, ప్రజలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇళ్ళ నిర్మాణాలు ఎలా సాగుతున్నాయి, రోడ్ల సదుపాయం, మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, పారిశుధ్య కార్యక్రమాలు ఏ విధంగా అమలవుతున్నాయి తదితర అన్ని అంశాలు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆ మేరకు అన్ని శాఖలకు సంబంధించి చెక్ లిస్ట్ లాగా ప్రొఫార్మాలు తయారు చేశామని, ఆయా గ్రామాల్లో ఉన్న సమగ్రమైన పరిస్థితులన్నీ ఆన్లైన్ లో పొందుపరచబడిన ప్రొఫార్మాలో తెలియచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. తదుపరి ఈ సమస్యలను పరిశీలించి ఆయా శాఖల ద్వారా తగిన పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు..ఆయా మండలాల్లో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఈవోఆర్డీ తమ తమ టీములతో స్పెషల్ ఆఫీసర్ వెంట వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా గ్రామాలకు మంచి చేయాలన్న సంకల్పంతో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు సంబంధించి అయి శాఖలు సమాచారాన్ని 9 వ తేదీ లోపు పంపాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్లు, మెప్మా, డీఈవో, బిసి వెల్ఫేర్, డి ఆర్ డి ఎ, ఐసిడిఎస్ శాఖల సమాచారాన్ని త్వరితగతిన ఆన్లైన్ లో అప్లోడ్ చేసి, అప్లోడ్ చేసిన సమాచారాన్ని సూపర్వైజరీ అధికారులచే నిర్ధారించి పంపాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు..టెలి కాన్ఫరెన్స్లో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డిపివో భాస్కర్,అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్





కర్నూలు స్పోర్ట్స్, సెప్టెంబర్ 5 (శ్రీచక్ర) : నగరంలోని కర్నూలు క్లబ్ లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరై ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన విజయభాస్కర్ రెడ్డి, మహబూబ్ సుభాని, విజయ జ్యోతి ,పద్మలత, లక్ష్మయ్య ,చంద్రశేఖర్, నాగన్న ,వెంకట్ ,ప్రతాప్లకు అవార్డుతో పాటు మెమొంటో అందజేసి సన్మానించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులకే దక్కిందని అంతటి విశిష్టమైన ప్రాధాన్యత ఉపాధ్యాయులకు ఉందని చెప్పారు. ఉపాధ్యాయులలో ప్రధానంగా వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకమైంది అన్నారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ఉపాధ్యాయుడుగా పని చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి స్థాయికి చేరి ఉపాధ్యాయుల ప్రతిష్టను ఎంతో పెంచారని వివరించారు. ఆయన ఎన్నో దేశాలలో పర్యటించారని, అన్ని దేశాల్లోనూ రాష్ట్రపతిగా ఆయనకు మంచి గౌరవం లభించిందని చెప్పారు. గతంతో పోలిస్తే ఉపాధ్యాయులు ఇటీవల కాలంలో కొంతమంది రాజకీయాల వైపు వెళ్తున్నారని వారి వల్ల సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న గౌరవం తగ్గే అవకాశంఉందనిచెప్పారు. అలాంటి పరిస్థితులు లేకుండా అలాంటి వారు కూడామారాల్సినఅవసరంఉందని తెలియజేశారు. విద్యార్థులు చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదిగేలా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాగమయిరి బిల్డర్స్ అధినేత కేజే రెడ్డి, క్రీడా సంఘాల రామాంజనేయులు, గంగాధర్, విజయ్ కుమార్ , సేక్షావలి, నాగరత్నమయ్య, చంద్రశేఖర్, చిన్న సుంకన్న, వంశీ, నాగ శ్రీనివాసులు, సువర్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి సౌకర్యాలు సవ్యంగా ఉండాలి :జిల్లా మంత్రి టి.జి భరత్





కర్నూలు, సెప్టెంబర్ 5 (శ్రీచక్ర): ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి అన్ని సౌకర్యాలు సవ్యంగా ఉండాలని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ ల అభివృద్ధి పనుల సమీక్ష సమావేశము లో పేర్కొన్నారు. శుక్రవారం సాయంకాలం మెడికల్ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి. భరత్ ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఆసుపత్రిలో వెహికల్ పార్కింగ్ ఈనెల 30 తారీఖు లోపల, ట్రాలీ ట్రాక్ ను అక్టోబర్ 15 లోపల పూర్తి చేయాలని ఏపీఎంఐడీసీ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని సిటీ స్కాన్ ను పి పి పి మెయింటెనెన్స్ కు ఇవ్వాలని ఇప్పుడున్న 135 సీసీటీవీ కెమెరాలకు అదనంగా అవసరమైన చోట పది కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఆక్సిజన్ పైప్ లైన్లను త్వరగా ఏర్పాటు చేసుకోవాలని, బయో వేస్ట్ డిస్పోజల్ ను రూల్స్ ప్రకారం చేయించాలని, అగ్నిమాపక యంత్రాలను కండిషన్లో ఉంచుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు మందులు బయట కొనమని డాక్టర్లు వ్రాయకుండా ఆదేశించాలని సూపరిండెంట్ను ఆదేశించారు. ఐరన్ స్క్రాప్ ను త్వరగా డిస్పోస్ చేసే చర్యలు, ఆస్పత్రిలో జంగల్ క్లియరెన్స్ చర్యలు వెంటనే చేయాలని జంగల్ క్లియరెన్స్ చేయటానికి జెసిబిలను గంటల ప్రకారం మాట్లాడుకుని పనులు పూర్తి చేయాలని ఏపీఎస్ఎంఐడిసి వారిని ఆదేశించారు.ఆపరేషన్ థియేటర్లో సమస్యలు, క్రిటికల్ కేర్ కు అవసరమైన విషయాలు నాకు రాతపూర్వకంగా తెలియజేసిన విజయవాడలో సంబంధిత అధికారులతో మాట్లాడి చేయిస్తానని మంత్రి టి జి భరత్ తెలియజేశారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతిరోజు దాదాపు 1000 మంది అవుట్ పేషెంట్లు రావడం పెరిగిందని, పందుల సమస్య కూడా ఉన్నదని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర్ రెడ్డి ని ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ మరియు హాస్టల్లో ఉన్న కుక్కలకు స్టెరిలైజేషన్ ఆపరేషన్లు చేయించి వాటిని బయట వదిలిపెట్టాలని ఆదేశించారు. కుక్కలు, పందులు ఆసుపత్రిలోకి రాకుండా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన 80కోట్ల రూపాయల కు అవసరమైన యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఇచ్చే చర్యలు వెంటనే చేపట్టాలని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి రావలసిందిగా క్యాన్సర్ ఆస్పత్రి సూపరిండెంట్ ప్రకాష్ ను ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ అధికారులు మరియు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్లు కూర్చుని సమస్యలను చర్చించుకొని తన దృష్టికి తీసుకొని రావలసిందిగా మంత్రి ఆదేశించారు.ఈ సమావేశానికి హాజరయ్యే ముందు పుల్లారెడ్డి డెంటల్ కాలేజ్ వారు హాస్పిటల్ కు అవసరమైన 10 స్ట్రెచర్లు మంత్రి టి.జి.భరత్ చేతుల మీదుగా ( దాదాపు 80 వేల రూపాయలు విలువ కలిగినవి ) అందించారు×ఈ సమావేశానికి జి జి హెచ్ సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, కంటి ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, క్యాన్సర్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ప్రకాష్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ వెంకటరమణ, జి జి హెచ్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, డిపిఎం ఉమా, మలేరియా ఆఫీసర్ నూకరాజు,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాస్కర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ జెఫరుల్లా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ శివ బాల,హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్లు ప్రదీప్, పద్మజ, ప్రవీణ్ మొదలగువారు హాజరయ్యారు.

## శ్రీ మఠానికి ఇన్నోవ క్రిష్టా వాహనం విరాళం



మంత్రాలయం, సెప్టెంబర్ 5,(శ్రీచక్ర) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి శుక్రవారం దాదాపు రూ. 34 లక్షలు విలువ చేసే ఇన్నోవా క్రిష్టా వాహనాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎం రాజేష్ కుమార్ పాటిల్, జీఎం అశోక్ కుమార్ సుమన్, డీజీఎం హేమ, ఆర్ఎం శ్రీనివాసులు, బీఎం రాజశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ రామచంద్ర నాయక్ మరియు సిబ్బందితో కలిసి విరాళంగా అందజేశారు. ముందుగా పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థలు వాహనానికి పూజలు చేసి కారును ప్రారంభించారు. అనంతరం ఎస్బిఐ సేవలను గురించి పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి కొనియాడారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

**-ఆకట్టుకున్న మక్కా, మదీన తల్వార్ నమూనాలు**



మంత్రాలయం, సెప్టెంబర్ 5,(శ్రీచక్ర) : ముస్లిం ల ఆరాధ్య దైవమైన మహమ్మద్ ప్రవక్త జన్మదినంగా భావించే మిలాద్ ఉన్ నబి పండుగ వేడుకలు శుక్రవారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రాలయం జామియ మసీదు నుండి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ఈద్గ వరకు మహమ్మద్ ప్రవక్త తలనీలాలను భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ నుండి మసీదు చేరుకుని తలనీలాలను ప్రదర్శన నిర్వహించారు.ముస్లిం సోదరులు ప్రవక్త తల నీలాలను లు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఇమాం ఖాజాబందేనవాజ్ మాట్లాడుతూ, అల్లాహ్ తరువాత ముస్లింలు అత్యధికంగా గౌరవించేది మహమ్మద్ ప్రవక్తనే అన్నారు. అందుకే ఇస్లాంలో ఆయనకు అంత గౌరవం ఉందని తెలిపారు. ఆ ప్రవక్త అనుసరించిన జీవనశైలినే ముస్లింలు ఆచరిస్తుంటారని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ముస్లింలు మహమ్మద్ ప్రవక్తపై భక్తితో మిలాద్ ఉన్ నబి పండుగగా ఆయన జన్మదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇస్లామిక్ కేలండర్ ప్రకారం రబీ ఉల్ అవ్వల్ 12వ రోజు అంటే సెప్టెంబర్ 5న మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజును జరుపుకుంటారని తెలిపారు. ప్రపంచంలో శాంతిపూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జామియ మసీదు కమిటీ పెద్దలు ముతవల్లి భాష, ఖాజాహుశేన్ తాత, పింగాణి ఖాజా, బేల్దారు మాబాష, చోటే భాష, యూత్ కమిటీ సభ్యులు సాబువలి , అండే బాష , అక్బర్ వలి , చంద్ బాష , రఫిక్ , గని , గన్షిద్ , ఖాజ , తదితరులు ఉన్నారు. మండల పరిధిలోని మాధవరం, వగరూర్, తుంగభద్ర, రాంపురం, మాలపల్లి, సూగురు, సుంకేశ్వరి తదితరులు గ్రామాల్లో మిలాద్ ఉన్ నబి వేడుకలు సందర్భంగా స్థానిక మసీదు నుండి గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పోలీసు బందోబస్తు : – ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామాంజులు ఆధ్వర్యంలో మంత్రాలయం ఎస్ఐ శివాంజుల్ మాధవరం ఎస్సై విజయ్ కుమార్ తమ సిబ్బందితో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం...,

**ఉపాధ్యాయులను సన్మానించిన అధికారులు,టిడిపి నాయకులు...,**


**గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం...,**

కోటసెప్టెంబర్5 (శ్రీ చక్ర): కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కాన్ఫరెన్స్హాల్నందుమండలవిద్యాశాఖఅధికారి ధారా మస్తానయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు స్థానిక ఎంపీడీవో దిలీప్ కుమార్, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొట్టమొదటిగా ఉపాధ్యాయులను పూలమాలు శాలువాలతో ఘనంగా సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు .అదేవిధంగా కోట మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఏ. సుజాత,చెందోడు.ఏ. వినత,జరుగుమల్లి.సి.హెచ్.దైవ కృప, కొత్తపాలెం.గూడలి పాఠశాల నుండి పి.గీత లను ఎంపిక చేయబడడం జరిగింది.అంతేకాకుండా ఉపాధ్యాయులకు ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దిలీప్ కుమార్,ఎంఈఓ దారా. మస్తానయ్య,తిరుపతి పార్లమెంటు మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్, ఎంపీటీసీలు దారా.సురేష్,షేక్.షంసుద్దీన్ పలు ఉపాధ్యాయులు రమేష్,మోహన్ వంశీ,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కర్నూలు, ఆదోనిలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో సహకరించాలి: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





కర్నూలు, సెప్టెంబర్ 5 (శ్రీచక్ర): కర్నూలు, ఆదోనిలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. సమైక్యతను, సమగ్రతను చాటి చెప్పారని, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా పోలీసులకు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో సహకరించాలన్నారు. జిల్లా పోలీసులకు సహకరించిన జిల్లా ప్రజలు మత పెద్దలు, రాజకీయ పార్టీలు, గణేష్ ఉత్సవ కమిటి నిర్వహకులు యువత, మిడియాకు జిల్లా ఎస్పీ గారు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ నిమజ్జన బందోబస్తు విధులలో పాల్గొన్న పోలీసు అధికారులకు మరియు సిబ్బందిని కూడా అభినందిస్తున్నామన్నారు. అడిషనల్ ఎస్పీస్థాయినుండి హోంగార్డు స్థాయి వరకు సమాజ కర్తవ్యం, అంకితభావం తో గణేష్ నిమజ్జన విధులలో పని చేసిన అందరిని అభినందిస్తున్నామన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 5( శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణంలోనీ మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులంతా ఘనంగా జరుపుకున్నారు. పట్టణం లోని ఆయా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జామియా మసీదు, ఖునీ పంజా మైదానం, సున్నం బట్టి మసీదు, గోనెగండ్ల రోడ్డు, హాఫిజ్ మసీదు, గాంధీ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా తిరిగి జామియా మసీదు వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముస్లిం సోదరులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జామియా కమిటీ సభ్యులు జామియా మసీద్ మౌలానా మహబూబ్ జిలాని సాబ్ ,మౌలానా హైరుల్లసాబ్, మౌలానా అబ్దుల్ హమీద్ సాబ్ ,మౌలానా హనీఫ్ సాబ్ ,మౌలానా రోషన్ సాబ్ తదితర ముస్లిం సోదరులంతా పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిద్దడం ద్వారా సమాజాభివృద్ధి లో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**తరతరాలకు ఉపాధ్యాయులను గౌరవించే సంప్రదాయం వర్ధిల్లాలి**
**విద్యా బోధనలో ఉన్న తృప్తి మరే ఉద్యోగం లో లేదురాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తోంది:జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**
**ఎంపీ లాడ్స్ నిధుల నుండి కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రతి పాఠశాలకు రెండు కంప్యూటర్లు ఏర్పాటు చేస్తాం**
**ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**
**ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదిXపాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత**











కర్నూలు, సెప్టెంబర్ 05 (శ్రీచక్ర): విద్యార్థుల భవిష్యత్తును తీర్చిద్దడం ద్వారా సమాజాభివృద్ధి లో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురు పూజోత్సవం-2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించి, భారత రాష్ట్రపతిగా సేవలు అందించి, భారతరత్నగా కీర్తింపబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయులను గౌరవించుకోవాలన్న ఉద్దేశంతో 1962 నుండి సెప్టెంబర్ 5 వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. తల్లి, తండ్రి తర్వాత గురువును పూజించే సంప్రదాయం అనాదిగా వస్తోందని, ఈ సంప్రదాయం తరతరాలకు వర్ధిల్లాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జీవితకాలంలో రోజుకు సుమారు 8 గంటలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలల్లో గడపడంవల్ల ఒక ప్రత్యేక అనుబంధం ఏర్పడుతుందని, ఇది ఇలాగే కొనసాగాలని కలెక్టర్ తెలిపారు.. విద్య మాత్రమే కాకుండా విలువలు, సమాజంలో ఎలా నడుచుకోవాలని నేర్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పేదలందరికీ మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేస్తోందన్నారు.. బడి ఈడు పిల్లలందరినీ బడిలోనే చేర్పించాలనే అంశంలో కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే ముందుందన్నారు.. గత సంవత్సరం 5.15 లక్షల మంది విద్యార్థులు బడిలో ఉండగా, ఈ ఏడాది 5.22 లక్షల మంది విద్యార్థులు బడిలో ఉన్నారని తెలిపారు.. ఒకటవ తరగతిలో 7200 మంది విద్యార్థులు కొత్తగా ఎన్రోల్ అయ్యారని కలెక్టర్ తెలిపారు. అలాగే 62 శాతం ఉన్న పదవ తరగతి ఉత్తీర్ణత ను సవాలుగా తీసుకొని కమిట్మెంట్ తో పనిచేసి సప్లిమెంటరీ ఉత్తీర్ణతతో 89 శాతం చేర్చడం ఉపాధ్యాయుల కృషిని కలెక్టర్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా పనిచేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లాలో హిందీ టీచర్ల కొరత ఉన్నదని డీఈఓ తన దృష్టికి తీసుకురాగా వర్చువల్ విధానంలో డిజిటల్ క్లాసులను నిర్వహించి 99.5 శాతం హిందీ సబ్జెక్ట్ లో ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. వీటితోపాటు ఇతర సబ్జెక్టులు, నైపుణ్యాభివృద్ధి, ఎయా ఫౌండేషన్ కోర్సులను కూడా వర్చువల్ విధానం ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.. త్వరలో మరిన్ని అంశాలతో కొత్త వర్చువల్ స్టూడియోను కూడా ప్రారంభించనున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, ఆన్లైన్ తరగతులు తదితర వసతులు అందుబాటులో ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. విద్యా బోధనలో ఉన్న తృప్తి మరే ఉద్యోగం లో లేదని, తాను కూడా టీచర్ కావాలని సిల్వర్ జూబ్లీ కాలేజీలో బిఈడి చేశానని, తర్వాత మరో ఉద్యోగంలో చేరినందువల్ల టీచర్ కాలేకపోయానని, అయినప్పటికీ బోధన పట్ల ఉన్న మక్కువతో డిగ్రీ విద్యార్థులకు గణితం బోధించానని, ఏడాది పాటు డీఎస్సీ విద్యార్థులకు కోచింగ్ ఇచ్చానని కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఎంపీ లాడ్స్ నిధుల నుండి కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రతి పాఠశాలకు రెండు కంప్యూటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని, ఉపాధ్యాయులు ఇచ్చిన స్ఫూర్తి,, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య వల్ల తాను 45 ఏళ్లకే ఎంపి స్థాయికి చేరుకున్నానని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 15 ఏళ్ల కిందట తాను కాంట్రాక్ట్ లెక్చరర్ గా పని చేశానని, విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంత కీలకమో తనకు తెలుసునని ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ విద్యారంగంలో ఎన్నో మార్పులు తెస్తున్నారని, ఢిల్లీకి వచ్చినపుడు కేంద్రమంత్రులతో, ఎంపీ లతో విద్యా వ్యవస్థకు సంబంధించిన సమస్యలు, నైపుణ్యాల పెంపు, విద్యాభివృద్ధిపై చర్చించడం జరుగుతోందని ఎంపీ తెలిపారు. వెనుకబడిన కర్నూలు జిల్లాను విద్యా పరంగా మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.. డీఎస్సీ లో జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా దాదాపు 2700 టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతోందని తెలిపారు.. జిల్లా వాసి అయిన జిల్లా కలెక్టర్ కూడా జిల్లాను ఇరిగేషన్ పరంగా, విద్యాపరంగా అభివృద్ధి చేయడానికి నిత్యం మాతో చర్చిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు.. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఇదివరకే ముఖ్యమంత్రి తో ఈ అంశంపై చర్చించామని మంత్రి తెలిపారు.విద్యతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని, జిల్లాలో విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని ఎంపీ ఉపాధ్యాయులను కోరారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని , ఉపాధ్యాయులు ఆదర్శప్రాయులు, మార్గదర్శకులు అని కొనియాడారు. మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ అని పెద్ద స్థానాన్ని గురువులకు ఇవ్వడం జరిగిందని, ప్రతి ఒక్కరూ గురువులను గౌరవించాలని సూచించారు. గురువులు నేర్పిన క్రమశిక్షణ, విద్యా బుద్ధుల వల్లనే మనం ఈ స్థానానికి చేరుకున్నామని గుర్తుంచుకోవాలన్నారు. మట్టిలోని మాణిక్యాల విద్యార్థులను వెలికి తీసేది ఉపాధ్యాయులేనని, శిలలను శిల్పాలుగా తీర్చిదిద్దే శిల్పుల లాంటి వారు ఉపాధ్యాయులు అని ఎమ్మెల్యే ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చేశారని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర అని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అని పథకాలకు మహనీయుల పేర్లు పెట్టామన్నారు. విద్యను ఎవరూ దొంగిలించలేరని, విద్యను అశ్రద్ధ చేయవద్దని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, 17వ వార్డు కార్పొరేటర్ పద్మలతారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతి, రాష్ట్ర బొందిలి వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధారానగర్ విక్రమ్ సింగ్, డిఇఓ శామ్యూల్ పాల్, జడ్పీ సీఈవో నాసర రెడ్డి సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం అని ప్రశంసిస్తూ ప్రసంగించారు..అనంతరం 31 మంది ఉపాధ్యాయులకు 14 మంది ఇంటర్మీడియట్ విద్యకు అధ్యాపకులకు కలెక్టర్ ఎంపీ ఎమ్మెల్యేలు,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమం లో అధ్యాపకులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా గంగమ్మ ఒడికి గణనాథులు

## నిమజ్జన విజయోత్సవంలో కీలకంగా మున్సిపల్ యంత్రాంగం








కర్నూలు, సెప్టెంబర్ 5 (శ్రీచక్ర): కర్నూలు నగరంలో వినాయక నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా విజయవంతంగా పూర్తయ్యాయి. కేసి కెనాల్ వినాయక ఘాట్, స్టాంటన్పురం నిమజ్జన స్థలాల్లో భక్తులకు ఎటువంటి అంతరాయం లేకుండా నిమజ్జనం జరగేందుకు నగరపాలక సంస్థ విస్తృత ఏర్పాట్లు చేసింది. గత నెల రోజులుగా కమిషనర్ పి. విశ్వనాథ్ గారి ఆదేశాలు, సూచనల మేరకు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వర్తించారు. పారిశుధ్య సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులు, ప్రత్యేక పర్యవేక్షకులు సమన్వయంతో పని చేశారు. ఘాట్ల వద్ద శుభ్రత, లైటింగ్, సౌండ్ సిస్టమ్, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు వంటి అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చారు. వినాయక ఘాట్ వద్ద 7 క్రేన్లు, స్టాంటన్పురం వద్ద 2 క్రేన్లు ఏర్పాటు చేశారు. 16 చోట్ల తాగునీటి పాయింట్లు ఏర్పాటు చేశారు. ప్రతి ఘాట్ వద్ద మూడు షిఫ్ట్ల వారీగా అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ నిర్వహించారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసినందుకు సహకరించినందుకు కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా పారిశుధ్య సిబ్బంది గత వారం రోజులుగా ఉదయం నుంచి రాత్రి వరకు, నిమజ్జనం రోజున షిఫ్ట్ల వారీగా విధులు నిర్వర్తించారు. చివరి విగ్రహం నిమజ్జనం వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రమించారు. చెత్తా వెంటనే తొలగించి, ఘాట్ల వద్ద శుభ్రతను కాపాడారు. ప్రధాన రహదారులు సహా నగరమంతటా వందలాది కార్మికులు విధులు నిర్వర్తించారు. మున్సిపల్ సిబ్బందికి ప్రజల ప్రశంసలు లభిస్తున్నాయి. వారిది కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా, సేవాభావంతో చేసిన కృషి అని కొనియాడుతున్నారు. నగర అభివృద్ధి, పండుగల విజయవంతమైన నిర్వహణలో వారి పాత్ర కీలకమైనది.

## సురవరం సుధాకర్ రెడ్డి ఎంతో సౌమ్యంగా ఉంటారు రాజ్య సభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

# సామాన్య కార్యకర్త నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన వ్యక్తి సురవరం









కర్నూలు, సెప్టెంబర్ 5 (శ్రీచక్ర): నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా దివంగత సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పుష్పాలు అర్పించి ఆయన నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ సిపిఐ నేత దివంగత సురవరం సుధాకర్ రెడ్డితో తనకు మంచి సంబంధాలు ఉండేవని, ఆయన తనను ఎంతో ఆప్యాయతతో పలకరించే వారని వివరించారు. ఒక సాధారణ కార్యకర్త నుంచి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదా వరకు దివంగత సురవరం సుధాకర్ రెడ్డి ఎదిగారని వివరించారు. ఇతర కమ్యూనిస్టు నాయకులతో పోలిస్తే సురవరం సుధాకర్ రెడ్డి ఎంతో సౌమ్యంగా ఉంటారని తెలిపారు.. కర్నూల్ లో సురవరం సుధాకర్ రెడ్డి ని గుర్తు చేసేలా ఏదైనా ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. దేశంలో అన్ని రాజకీయ పార్టీల సిద్ధాంతాలు ఒకటేనని, అందులో పని చేసే నాయకుల వ్యక్తిత్వం వల్లే ఆ పార్టీలకు మంచి పేరు వస్తుందని తెలియజేశారు. దివంగత సురవరం సుధాకర్ రెడ్డి సమకాలికుడిగా ఉండటం తనకు మంచి అనుభవంగా చెప్పారు. పార్లమెంటు, అసెంబ్లీలలో మైక్ ఆన్ అవగానే ప్రతిపక్ష అధికార పక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదాలు జరుగుతాయని, తరువాత మైక్ ఆఫ్ కాగానే అందరూ ఒకరినొకరు స్నేహితుల పలకరించుకుంటామని చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి అనవసర వివాదాలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. రాజకీయాలలో విమర్శలు కేవలం సిద్ధాంతాల పరంగానే ఉండాలని ఆయన తెలిపారు .ఇక ప్రపంచ రాజకీయాలను పరిశీలిస్తే చైనా ,రష్యాలతో మన దేశం కలవడాన్ని కొందరు విమర్శిస్తున్నారని, అయితే ఇది ప్రపంచ అభివృద్ధి కోసం మాత్రమే జరిగిన కలయిక అన్నది గుర్తించాలన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి మరణం తమ పార్టీకి తీరని లోటని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా సురవరం సుధాకర్ రెడ్డి ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారని తెలియ చేశారు.

# డా.సాప పండరికి ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రశంస పత్రం అందించిన డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్



హైదరాబాద్, సెప్టెంబర్ 5 (శ్రీచక్ర): అజ్ఞానం అనే చీకటిని తొలగించి, విజ్ఞానం అని వెలుగును నింపే వారే నిజమైన గురువులు అని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సాప పండరికి ఉత్తమ ఉపాధ్యాయ ప్రశంస పత్రం అందచేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ డా. సాప పండరి పేదరికంలో పుట్టి, వ్యవసాయపు పనులు, మేస్త్రి పని, కూలి పని, చేసుకుంటూ, దాతల సహకారంతో చదువుకొని, ఉపాధ్యాయ వృత్తి లోకి వచ్చారని, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే ఎం.ఏ, బి.ఈ.డి, టి.పి.టి, డి.ఇ.డి ఉన్నత చదువులు పూర్తి చేశారని అన్నారు. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ పట్టా అందుకొని, ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగా సహకారం అందించడం, వేలాది మంది విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా, నైతిక విలువలను అందించి మార్గ నిర్దేశకుడు అయ్యాడని అన్నారు. ప్రభుత్వ పరమైన శాఖల్లో తన వద్ద విద్య నేర్చుకున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నారని, కేవలం విద్యను అందించడమే కాకుండా, మన సంస్కృతి, సాంప్రదాయాలు, నైతిక విలువలు, మానవీయ విలువలు, పెద్దలను, స్త్రీలను, గురువులను గౌరవించడం, తల్లిదండ్రులను పూజించడం, విద్యార్థులకు నూరి పోసారని తెలియజేశారు. అంతే కాకుండా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే, అనాథ పిల్లలకు, పేద విద్యార్థులకు అనారోగ్యానికి గురైతే విరాళాలు సమన్వయకర్తగా సేకరించి, గుండె ఆపరేషన్లు, మెదడు ఆపరేషన్లు ఇలా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేశారని పేర్కొన్నారు. అంతే కాకుండా తెలంగాణ ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ వారు అందిస్తున్న ఓపెన్ స్కూల్లో భాగంగా, మధ్యలో బడి మానేసిన వారికి, అందుబాటులో విద్యాసంస్థలు లేకపోవడం వల్ల చదువు మానేసిన వారికి, చదువుకోవాలని ఆసక్తి కలిగిన మహిళలకు, యువకులకు మళ్లీ ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ వంటి చదువులలో ప్రవేశాలు కల్పించి, అంగన్వాడి, ఆయా, ఏఎన్ఎం లుగా, వీఆర్వోలుగా, ఆరోగ్యశ్రీలో, ఆర్మీలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి స్థిరపడ్డారని, అందుకే మా ఆర్గనైజేషన్ ద్వారా డాక్టర్ సాప పండరికి ఉత్తమ ఉపాధ్యాయ ప్రశంస పత్రము అందిస్తున్నట్టు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ చీఫ్ సెక్రటరీ వై మోహన్ రావు, ఆర్గనైజేషన్ సభ్యులు సాప పండరిని అభినందించారు.

# తల్లిదండ్రులు తరువాత దైవం గురువే :డా. చప్పిడి



కాజులూరు, సెప్టెంబర్ 5 (శ్రీచక్ర)తల్లిదండ్రులు తరువాత మానకు విద్య నేర్పిన గురువే దైవమని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు ఈ మేరకు శనివారం అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మద్దా వికాష్ అధ్యక్షతన స్థానిక గాంధీ నగర్ వంటిమామిడి జంక్షన్ వద్ద గల అశ్వని హాస్పిటల్ నందు గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ విల్ కమిటీ మెంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్స్ సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు .కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఎలాంటి మనిషికైనా గురువు కచ్చితంగా ఉంటారని గురువు లేని మనిషి లేరని ఏ వృత్తిలోనైనా గురువును గౌరవించడం మన విధి అని అన్నారు .ఉపాధ్యాయ వృత్తి నుండి భారత రాష్ట్రపతిగా మన దేశానికి ఎన్నో సేవలు అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించడం జరుగుతుందని అంతటి మహోన్నత వ్యక్తి గుర్తుగా ఈ వేడుక చేసుకోవడం మన అందరి అదృష్టం అని అన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక డాక్టర్ లాయర్ పోలీస్ కలెక్టర్ అలా దేశాధినేతలు ప్రధాన మంత్రులు ఎవరైనా సరే ఒకప్పటి శిష్యులే అని అటువంటి గొప్ప గొప్ప వ్యక్తులను తయారు చేసిన గురువులు అందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెదపూడి ఎం.ఇ.ఓ కాచిబట్ల సత్యనారాయణ, పెదపూడి హైస్కూల్ సోషల్ ఉపాధ్యాయులు గుండు విశ్వనాథం, సి.బి.ఎం కాలేజ్ ప్రిన్సిపాల్ రేఖ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ గురుపూజోత్సవం సందర్భంగా అలయన్స్ క్లబ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ సభ్యులంతా సేవా భావంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఈరోజు ఇక్కడ తమకు ఇంతటి ఘనమైన సత్కారం చేయడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్చప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వారి టీమ్ ఇంకా ఎన్నో మంచిమంచిసేవాకార్యక్రమాలు చేస్తూ క్లబ్నుముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అలాగే ఇంతటి మంచి కార్యక్రమం చేపట్టిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ అలై పెంకే శివకుమార్, రీజియన్ సెక్రటరీ అలై శ్రీదేవి,డిసి అలై వనుం ఉపేంద్రనాథ్, క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాసరావు, క్లబ్ ఉపాధ్యక్షులు అలై కుమార్, కోశాధికారి అలై కొత్త శ్రీరాములు, పద్మారం ఎల్ఎంఎఫ్ క్లబ్ అధ్యక్షులు అలై వీరభద్రం, నాగమణి, భవాని, సరళ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం



కాజులూరు, సెప్టెంబర్ 5 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గీతా మందిరంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆకీటి శ్రీ కృష్ణ, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.రామచంద్రపురం మండల బిజెపి అధ్యక్షుడు ఆకీటి శ్రీ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాని పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఉపాధ్యాయ వృత్తిలో పదవీవిరమణ చేసి ప్రస్తుతం డా:బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఉన్న వాడ్రేవు వెంకటరావు గారు,అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ చేసి ఆర్.ఎస్.ఎస్ రామచంద్రపురం ఖండ సహ కార్యవాహగా ఉన్న బి.వి.బి.ఎల్ నారాయణ మాస్టర్లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గరగ బాబూరావు,ఆళ్ళ వివేకానందం,బుజ్జి, తీపర్తి సతీష్,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ లో,,,ప్రజలకు అందుబాటులో ఈవినింగ్ క్లినిక్ ప్రారంభం...,

కోట సెప్టెంబర్ 5 (శ్రీ చక్ర): కోట మండలం విద్యానగర్ కాలేజీ రోడ్ నందు జనతా క్లినిక్ వారి ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో ఈవినింగ్ క్లినిక్ నూతనంగా ప్రారంభించడం జరిగిందని కోట జనతా క్లినిక్ ఆసుపత్రి డాక్టర్ ఎమ్. జగదీష్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యానగర్ చక్రవర్తి సైకిల్ షాప్ ఎదురుగా కాలేజీ రోడ్డు నందు ప్రతిరోజు సాయంత్రం మూడు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు డాక్టర్ అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రత్యేకంగా విష జ్వరాలు,స్త్రీ సంబంధిత వ్యాధులు,బిపి,షుగర్ చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై చికిత్స చేయబడుతుందన్నారు.ఈ అవకాశాన్ని విద్యానగర్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఉత్తమ సమాజం నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకం


## సర్వేపల్లి స్ఫూర్తి, ఆశయాలు అనుచరనీయం



రామచంద్రపురం, సెప్టెంబర్ 5 (శ్రీచక్ర) సమ సమాజ నిర్మాణ స్థాపన ఉపాధ్యాయులతోనే సాధ్యమని, వారి కృషితోనే మెరుగైన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, ఆ కోవలో ఎనలేని సేవలు అందించిన మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిర స్మరణీయమని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం పట్టణంలోని ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా దుస్సాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ సమాజానికి చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. దేశ చరిత్రలో సర్వేపల్లి చిరస్మరణీయుడుగా నిలిచి పోయారని కొనియాడారు. ఉపాధ్యాయునిగా ఆయన దేశానికి చేసిన సేవలు అమూల్యమని కీర్తించారు. సర్వేపల్లి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ కే పి పి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్ మాట్లాడుతూ నేటితరం ఉపాధ్యాయుల పట్ల కొంచం చులకన భావంతో చూసే సందర్భాలు అక్కడక్కడ కనిపిస్తున్నాయని అన్నారు. టీచర్లపై ఉన్న గౌరవం, మక్కువతో ఉపాధ్యాయులను గౌరవించి సన్మానించడం పట్ల మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, కూటమి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మెరుగైన విద్యా బోధనకు, మెరుగైన సమాజం కోసం తమ వంతు పాత్ర పోషిస్తామని ముక్తకంఠంతో వెల్లడించారు. టీచర్స్ పట్ల, విద్యా వ్యవస్థ పట్ల మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం చూపిస్తున్న ఆసక్తి, సహకారం, తోడ్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, మేడిశెట్టి సూర్యనారాయణ, ఎంఈఓ లు తాడి వీర రాఘవరెడ్డి, ఏ నాగరాజు, పలువురు ఉపాధ్యాయులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోలంక పిఎసిఎస్ చైర్మన్ గా బొండా వెంకట నరసింహ నాయుడు నేడు ప్రమాణస్వీకారం



కాజులూరు, సెప్టెంబర్ 5( శ్రీచక్ర)కోలంక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్గా కాజులూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బండా వెంకన్న తనయుడు కూటమి పొత్తులో బాగంగా జనసేన తరపున బొండా వెంకట నరసింహ నాయుడు నియమితులయ్యారు. దీంతో విషయాన్ని శుక్రవారం నూతనంగా నియమితులైన వెంకట నరసింహ నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం కోలంక సొసైటీ నందు నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం జరగనున్నదని, ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులు గా రాష్ట్ర కార్మిక సంక్షేమం, ఫ్యాక్టరీలు,బాయిలర్స్, ఆరోగ్య భీమా సేవల మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, శాసన మండల సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం , ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాడిసిసిబిచైర్మన్,తుమ్మలరామస్వామి, మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు,రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ పోల్సెట్ చంద్రశేఖర్, గోదావరి ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, మంత్రి సుభాష్ తండ్రి సత్యం , తదితరులు హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు కార్యక్రమం శనివారం మధ్యాహ్నం 2గంటలకుజరగనున్నట్లువెంకటనరసింహనాయుడుతెలిపారు.కాగా పర్సన ల్గాగుబ్బలకృష్ణమూర్తి,మేడిశెట్టి వెంకటేశ్వర్లు నియమితులైన ట్లు పేర్కొన్నారు.

## సావిత్రీబాయి పూలే కు భారతరత్న ఇవ్వాలి: యాట్ల





రామచంద్రపురం, సెప్టెంబర్ 5 (శ్రీచక్ర)భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహాత్మా జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలని రామచంద్రపురం నియోజకవర్గ ఎంబీసీ సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గురుపూజోదయం సందర్భంగా భార్యసావిత్రీబాయిపూలేకురామచంద్రపురం నియోజకవర్గం ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు, ఆయన భార్య. మత్స్యకార మహిళా సహకార సంఘం అధ్యక్షురాలు, న్యాయవాది. యాట్ల రోజారాణి కలిసి ద్రాక్షారామ మసీదు సెంటర్ లో ఉన్న మహాత్మా పూలే దంపతులు విగ్రహాలు కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో కలిసి 1848 జనవరి 1న మహారాష్ట్ర పూణే లోని విశ్రాంబాగ్ వాడా లో దేశం లోనే తొలి బాలికల పాఠశాల స్థాపించి నడిపారు. ఇది నచ్చని పెత్తందారీ కులాలు వారు పాఠశాలకు వెళ్ళే దారిలో సావిత్రీబాయి పై బురద జల్లడం,పేడముద్దలు వేయడం,రాళ్ళు విసరడం వంటి వేదింపులకు పాల్పడినా బెదరకుండా ప్రతీ రోజూ ఇంటి నుండి పాఠశాలకు వెళ్ళే ముందు సంచిలో ఒక చీర పెట్టుకొని వెళ్ళే వారు. బురద పడిన చీరను తీసివేసి సంచిలో ఉన్న చీరను మార్చుకొని పాఠశాలలో బాలికలకు విద్యబ్యాసం నేర్పించేవారు. అని తెలిపారు. ఇటువంటి మహనీయుల దంపతులువిగ్రహాలుపెట్టడంమాఅదృష్టంగాభావిస్తున్నామని తెలిపారు. కావున ఆమె చేసిన త్యాగానికి కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఆమె జయంతి ని అధికారికంగా నిర్వహించాలని, ఆమెకు అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు, అనంతరం భారతరత్న ఇవ్వాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు.

## విద్య నేర్పిన గురువులను పూజించే గొప్ప సంస్కృతి మనది.

### ఉపాధ్యాయులకు మంత్రి సుభాష్ శుభాకాంక్షలు

రామచంద్రపురం, సెప్టెంబర్ 5 (శ్రీచక్ర)మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు. విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి అవుతాయన్న గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని సుభాష్ పేర్కొన్నారు. విద్య నేర్పిన గురువులను పూజించే గొప్ప సంస్కృతి భారతదేశంలో ఉందని ఆయన శ్లాఘించారు. పిల్లల బంగారు భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుంది. అటువంటి వారిని దైవ స్వరూపులుగా భావిస్తుంటాం. ఎంతో బాధ్యతతో విధులు నిర్వర్తిస్తున్న గురువులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. అందుకే వారికి మనం సర్వదా కృతజ్ఞతతో ఉండాలి. ఉపాధ్యాయులను గౌరవించు కోవడమంటే మన సంస్కృతిని మనం గౌరవించుకోవడవే. అందుకే గురుపూజా దినోత్సవం ఎంతో పవిత్రమైనది. ఈ సందర్భంగా గురువులందరికీ మంత్రి వాసం శెట్టి సుభాష్ శుభాభినందనలు తెలియజేశారు.



# ఒంగోలు జనసేనలో కుంపట్లు

ఒంగోలు, సెప్టెంబర్ 4, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ? ఒడా ఛైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ నియమితులయ్యారు. పదవీ స్వీకార కార్యక్రమాన్ని కూడా మాంఛి? అట్టహాసంగా నిర్వహించారు. పార్టీకి చెందిన కీలక నేతలు, టీడీపీ మంత్రులు, ఇతర ముఖ్య నేతలంతా అటెండయ్యారు. అయితే ఏంటంట? అదంతా రొటీనే కదా? ఇప్పుడు కొత్తగా చెప్పొచ్చేది ఏంటంటారా? జస్ట్ వెయిట్. అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. ఒడా ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అంతా హాజరయ్యారుగానీ? అదే?. జనసేనలో ఉన్న కీలక నాయకుడు, ఒంగోలు నియోజకవర్గానికే చెందిన మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి కనీసం కాకితో కూడా కబురు పెట్టలేదన్న వ్యవహారం పొలిటికల్‌గా కలకలం రేపుతోంది. అంతేకాక రియాజ్‌కు శుభాకాంక్షలు చెబుతూ పెట్టిన ఫ్లెక్సీల్లో కూడా ఎక్కడా బాలినేని ఫోటో కనీసం చిన్నదిగా కూడా వేయకపోవడం చర్చనీయాంశం అయ్యింది. దీని మీద బాలినేని వర్గం తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతోందట. వైఎస్ కుటుంబ బంధువైన బాలినేని.. 2019 జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. రెండున్నరేళ్ల తర్వాత పునర్వ్యవస్థీకరణలో బాలినేనిని తప్పించారు జగన్. గత ఎన్నికల్లో ఒంగోలు నుంచి మరోసారి పోటీ చేసి ఓడిపోయారాయన. అటు నియోజకవర్గంలో పుష్కర కాలంగా బాలినేని, టీడీపీ నేత దామచర్ల జనార్ధన్ మధ్య రాజకీయ వైరం కొనసాగుతోంది.నాలుగుసార్లు ఇద్దరూ ముఖాముఖి తలపడగా చెరో రెండుసార్లు గెలిచారు. అయితే? 2024 ఎన్నికల తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో వైసీపీని వదిలి జనసేనలో చేరారు బాలినేని శ్రీనివాసరెడ్డి. ఒకే కూటమిలో ఉన్నా? బాలినేని, దామచర్ల మధ్య వైరం ఏ మాత్రం తగ్గలేదు. మాజీమంత్రి జనసేనలో చేరే సందర్భంలో కూడా తీవ్రంగా వ్యతిరేకించారు సిట్టింగ్ ఎమ్మెల్యే దామచర్ల. ఆ టైంలో ఫ్లెక్సీల చించివేతలు కూడా జరిగాయి. కూటమి అన్నాక కొన్ని సర్దుబాట్లు తప్పనిసరని స్వయంగా పవన్ కళ్యాణ్ ఇదే జిల్లాలో చెప్పాక కూడా మాజీ మంత్రి అనుచరులు పెట్టిన హరిహరవీరమల్లు సినిమా ఫ్లెక్సీలను తొలగించటం హాట్ టాపిక్ అయింది. ఈ పరిణామ క్రమంలో తాజాగా ఒడా ఛైర్మన్ పదవీ ప్రమాణ కార్యక్రమం గ్యాప్‌ను మరింత పెంచిందని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. అధికారిక కార్యక్రమం, పైగా సొంత పార్టీ నాయకుడు ఛార్జ్ తీసుకుంటున్న సందర్భం.అయినా సరే? మాజీ మంత్రికి ఆహ్వానం పంపకపోవడం గురించి గట్టిగానే మాట్లాడుకుంటున్నారు ఒంగోలు పొలిటికల్ సర్కిల్స్‌లో. ఇన్నాళ్ళు టీడీపీ వర్సెస్ జనసేన అన్నట్టుగా ఉన్న వార్? ఇప్పుడు జనసేన వర్సెస్ జనసేనగా మారిపోయిందని అంటున్నారు. ఒకటి ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేతో కలిసుండే జనసేన గ్రూప్‌కాగా? రెండోది బాలినేని శ్రీనివాసరెడ్డి గ్రూప్‌గా విడిపోయినట్టు కనిపిస్తోందని అంటున్నారు పరిశీలకులు. టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల కృషివల్లే తనకు ఒడా ఛైర్మన్ పదవి వచ్చిందని భావిస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆహ్వానాలను కూడా ఆయన చెప్పినట్టే పంపారట. అందుకే సొంత పార్టీ నేత అయినా? బాలినేనికి కనీస పిలుపులు లేకపోగా?ఫ్లెక్సీల్లో ఎక్కడా ఆయన ఫోటో సైతం కనిపించలేదంటున్నారు. అలాగే బాలినేనితో కలివిడిగా ఉంటున్న జనసేన ఏకైక కార్పొరేటర్ ములగా రమేష్, ఆ పార్టీ మహిళా నేత రాయపాటి అరుణకు కూడా ఆహ్వానాలు వెళ్లలేదట. ఒంగోలులో భారీ కార్యక్రమాన్ని నిర్వహించినా? జనసేనలో ఓ వర్గం అంటూ తమను పక్కన పెట్టడంపై వాళ్ళు కూడా గట్టిగానే ఫైర్ అవుతున్నట్టు తెలిసింది.మరోవైపు అదేసభలో మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ బాలినేనిని మరోసారి టార్గెట్ చేసి మాట్లాడటం కూడా వివాదాస్పదం అవుతోంది. ఎన్నికల తర్వాత జనసేనలోకి వచ్చిన వారికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదన్నట్లుగా మాట్లాడారు దామచర్ల. వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులు కుల రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మాట్లాడటంపై కూడా చర్చించుకుంటున్నారట ఒంగోలులో. ఈ క్రమంలో? ఒంగోలు పరిణామాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని భావిస్తున్నారట జనసేన నేతలు. ఇది పార్టీలో కూడా వర్గపోరుకు దారి తీస్తుందని, తీవ్రంగా డ్యామేజ్ జరుగుతుందని భావిస్తోంది ఒంగోలు జనసేనలోని ఓ వర్గం. అటు బాలినేని కూడా సెప్టెంబర్ మొదటి వారంలో పవన్ కళ్యాణ్ తో పాటు సీఎం చంద్రబాబును కూడా కలిసే అవకాశం ఉందంటున్నారట. మొత్తంగా దీన్ని చూస్తుంటే ఒంగోలు కూటమిలో రచ్చ రంబోలా అయ్యేట్టే ఉందంటున్నారు పరిశీలకులు.

## గురుపూజ దినోత్సవనీ సందర్భముగా ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి సెప్టెంబర్ 5(శ్రీ చక్ర)ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బాలరాజు




డాక్టర్ .సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో అమూల్యమైనదని విద్య సమాజ నిర్మాణానికి పునాది అని ఆ పునాది ని బలంగా నిలబెట్టే వారే ఉపాధ్యాయులని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్య నేర్పిన గురువులను పూజించే గొప్ప సంస్కృతి భారతదేశంలో ఉందని అన్నారు .అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా అవార్డులు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కే. శ్రీనివాసరావు. బుచ్చిరాజు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## హమ్మయ్య..కొంత ఉపశమనం...

కడప సెప్టెంబర్ 4,వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ కి చేరుకుని ఘన నివాళులర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, వైసీపీ నేతల నివాళి ప్రతి ఏడాదీ జరిగేదే అయినా ఈసారి మాత్రం కాస్త ప్రత్యేకం. వైఎస్ఆర్ కుటుంబం ముక్కలు చెక్కలైపోయిందనే వార్తల నేపథ్యంలో.. ఆ ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టారు విజయమ్మ. కొడుకు జగన్ ని, కోడలు భారతిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా ముద్దు పెట్టుకున్నారు. తమ మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవనే సంకేతాలిచ్చారు. వైఎస్ఆర్ కుటుంబంలో జగన్, షర్మిల మధ్య ఆస్తి తగాదాలు మొదలై ఇద్దరూ వేరుపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాజకీయ వైరుధ్యం కూడా మొదలైంది. వైఎస్ వివేకా మరణంతో మరింత గ్యాప్ పెరిగింది. ఇక విజయమ్మ ఈ ఎపిసోడ్ లో కుమార్తె షర్మిలకే మద్దతివ్వడం, ఓ దశలో కంపెనీల్లో వాటాల విషయంలో జగన్ తో విభేదించడం, కోర్టుకెక్కడంతో వైఎస్ఆర్ కుటుంబం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. రాజకీయ ప్రత్యర్థులకు అనుకోని అస్త్రాలను చేతికందించింది. ఇటీవల కాలంలో వైఎస్ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబ సభ్యులంతా ఇడుపులపాయకు చేరుకున్నా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉండేది పరిస్థితి. ఆమధ్య విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా, మదర్స్ డే సందర్భంగా జగన్ సోషల్ మీడియా ద్వారా ఆమెకు శుభాకాంక్షలు చెప్పకపోవడం మరింత సంచలనంగా మారింది. అన్న-చెల్లి మధ్యే కాదు.. తల్లి-కొడుకు మధ్య కూడా మాటల్లేవనే ప్రచారం మొదలైంది. తల్లిని, చెల్లిని తన్ని తరిమేసిన జగన్ అంటూ ప్రత్యర్థి వర్గం తీవ్ర విమర్శలు చేస్తున్నా కవర్ చేసుకోలేని పరిస్థితి వైఎస్ కుటుంబానిది. సడన్ గా ఏమైంది..? గొడవలు మొదలయ్యాక ఇటీవల వైఎస్ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబమంతా ఒకేసారి కలసిన దాఖలాలు లేవు. ఒకవేళ కలసినా ఎవరికి వారే అన్నట్టుగా ఉండేవారు. కానీ ఈసారి సడన్ గా విజయమ్మ చొరవ తీసుకుని జగన్ తోపాటు భారతిని కూడా దగ్గరకు తీసుకోవడం ఆసక్తిగా మారింది. అసలు అత్తా కోడళ్లకు గొడవలు ఉన్నాయనే ప్రచారం నేపథ్యంలో వారిద్దరూ అన్యోన్యంగా ఉండటం వైసీపీలో సంతోషాన్ని నింపిందని చెప్పాలి. ఇక సాక్షి మీడియా కూడా ఈ ఫొటోల్ని హైలైట్ చేస్తూ వార్తలిస్తోంది. సోషల్ మీడియాలో సంబరం.. విజయమ్మ-జగన్ కలిసిపోయారని, వైఎస్ఆర్ ఫ్యామిలీలో విభేదాలు సమసిపోయాయని సోషల్ మీడియాలో జగన్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అయితే షర్మిలతో ఆస్తి తగాదాలు తేలే వరకు ఈ వ్యవహారం నివురుగప్పిన నిప్పులా ఉంటుందనే చెప్పాలి. షర్మిల-జగన్ కలిస్తే అది సంచలనం కానీ, తల్లీ కొడుకులు కలవడంలో వింతేముంది అని ప్రత్యర్థులు కామెంట్లు చేస్తున్నారు. ఈ కామెంట్ల సంగతి ఎలా ఉన్నా.. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా వైసీపీకి విజయమ్మ పెద్ద ఊరటనిచ్చారనే చెప్పాలి.

## చేనేతల కోసం కార్యక్రమం....

గుంటూరు, సెప్టెంబర్ 4, ఏపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా కీలక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను ఇంటి వద్దకే డెలివరీ చేసేలా చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు.ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు, రెడీ మేడ్ దుస్తులనుఆఫ్ లైన్,ఆన్ లైన్‌లోనూఅందుబాటులోకి తెస్తున్నట్లుమంత్రిసవిత వివరించారు.చేనేత రంగం అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో నేతన్నల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకునేందుకు పలు సంస్కరణలు చేపడుతోంది. చేనేత కార్మికుల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. అలాగే పవర్ లూమ్స్ యజమానులకు కూడా నెలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తున్న సంగతి తెలిసిందే. వీటితో పాటుగా థ్రిఫ్ట్ ఫండ్‌కు నిధులు కేటాయింపు ద్వారా చేనేతలకు ఆర్థిక భరోసాను అందిస్తోంది. చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేనేత వస్త్రాలకు జీఎస్టీ భారం కూడా భరించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నేత కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అందించటంతో పాటుగా.. చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచేందుకు ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ ద్వారా ఇంటి వద్దకే అందించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు.త్వరలోనే చేనేత వస్త్రాలు ఇంటి ముందుకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. ఓవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంలో భాగంగా.. ఏపీలో, జాతీయ స్థాయిలో చేనేత బజార్లను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. ఆప్కో ద్వారా ఇంటి వద్దకే చేనేత వస్త్రాలు అందించే సదుపాయం తెస్తున్నట్లు మంత్రి సవిత వివరించారు. ఇందులో భాగంగా ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించినట్లు వెల్లడించారు.పోచంపల్లి, మంగళగిరి, ధర్మవరం పట్టు చీరలతో పాటుగా ఆప్కో ద్వారా రెడీమేడ్ దుస్తులు కూడా ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టినట్లు మంత్రి సవిత వెల్లడించారు. పిల్లలు, మహిళలు, యువత, అన్ని వర్గాలను ఆకర్షించేలా.. ఆప్కో ద్వారా చేనేత, రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. చేనేతల అభ్యున్నతే ధ్యేయంగా ఏపీ ప్రభుత్వం పనిచేస్తోందన్న మంత్రి సవిత.. నేత కార్మికులకు సంవత్సరం పొడుగునా ఉపాధి, పని ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## తిరుమలకు సీప్లేన్...

తిరుమల, సెప్టెంబర్ 4, ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా కీలక చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. ఈ క్రమంలోనే సీప్లేన్ సర్వీసులు ప్రారంభించే ఆలోచన చేస్తోంది. ఇప్పటికే విజయవాడ శ్రీశైలం మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అమరావతి, గండికోట, తిరుపతిలో ప్రారంభించేందుకు చర్యలు మొదలయ్యాయి. తిరుపతి కళ్యాణి డ్యామ్ జలాల్లో ఏరోడ్రోమ్ నిర్మాణం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం వినూత్న ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా చేపట్టిన కార్యక్రమమే సీప్లేన్ సర్వీసులు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి శ్రీశైలం రిజర్వాయర్ వరకూ సీప్లేన్ ట్రయల్ రన్ ఇప్పటికే నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ విజయవంతం కావటం మరిన్ని ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా తర్వాతి దశలో అమరావతి, తిరుపతి, గండికోట ప్రాంతాలలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటుగా ఎయిర్ కనెక్టివిటీ పెంచేందుకు ఏపీ ప్రభుత్వం ఎనిమిది ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు ప్రారంభించాలని ప్రతిపాదించింది. అందులో అమరావతి, తిరుపతి, గండికోట, అరకు, లంబసింగి, కోనసీమ, శ్రీశైలం, రుషికొండ ప్రాంతాలు ఉన్నాయి.అయితే ఈ ఎనిమిదిలో తొలివిడతగా అమరావతి, తిరుపతి, గండికోటలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని ఏపీ పర్యాటక శాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అమరావతి ప్రకాశం బ్యారేజీ, తిరుపతిలోని కళ్యాణి డ్యామ్, గండికోట రిజర్వాయర్ వద్ద వాటర్ ఏరోడ్రోమ్స్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తిరుపతి కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీస్ ఏర్పాటుపై కీలక అప్ డేట్ వచ్చింది. తిరుపతికి 15 కిలోమీటర్ల దూరంలో ఉండే కళ్యాణి డ్యామ్ జలాల్లో ఏరోడ్రోమ్ ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి డీపీఆర్‌ను ఫీడ్ బ్యాక్ హైవేస్ అనే సంస్థ రూపొందిస్తోంది. అక్టోబర్ నాటికి డీపీఆర్ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. మార్చి 2026 నాటికి ఏరోడ్రోమ్ ఏర్పాటు పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు ఉడాన్ రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ కింద ఏపీలోని 32 రూట్లను గుర్తించారు. అందులో తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ కూడా ఉంది. సాంకేతిక అంశాల పరిశీలన అనంతరం కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీసులు ప్రారంభించాలని నిర్ణయించారు. రేణిగుంట ఎయిర్ పోర్టు సహకారంతో దీనిని నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు గతేడాది విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీప్లేన్ సర్వీస్ ట్రయల్ నిర్వహించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సీప్లేన్‌లో విజయవాడ నుంచి శ్రీశైలానికి వెళ్లి మల్లన్న దర్శనం చేసుకున్నారు. అనంతరం తిరిగి శ్రీశైలం నుంచి విజయవాడకు చేరుకున్నారు. అయితే ఈ మార్గంలో పూర్తిస్థాయిలో సీప్లేన్ సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.

## ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆర్డీవో

అమలాపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆదేశాలపై ఆర్డీఓ కె.మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరుపై అటెండెన్స్ రిజిస్టర్ ను ఆర్డీఓ తనిఖీ చేశారు. ఆర్డీఓ తనిఖీలో నలుగురు వైద్యులు, మెడికల్ సూపరింటెండెంట్ విధులకు డుమ్మా కొట్టినట్లు తేలింది. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి విధులకు వైద్యులు సక్రమంగా హాజరు కావడం లేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు రావడంతో తనిఖీ చేయమని ఆర్డీఓ కు ఆదేశాలు ఇచ్చారు. ఏరియా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై కూడా ఆర్డీఓ ఆరా తీశారు. రోగులను చులకనగా చూస్తున్నారని వైద్యులు డ్యూటీకి రావడం లేదని ఒక రోగి బంధువు ఆర్డీఓ కు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రి తనిఖీ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన విషయాలను జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇచ్చినట్లు మాధవి తెలిపారు.

## ఎన్నికలకు రెడీ అవుతున్న ఏపీ సర్కార్

విజయవాడ, సెప్టెంబర్ 4, ఏపీలో మరో ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం ముగియడానికి ముందే ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన చేస్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయితీ రాజ్, పురపాలక శాఖల కమిషనర్లకు లేఖలు రాశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు ప్రారంభించాలని ఆ లేఖలో కోరారు. ప్రస్తుత సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్ తో ముగియనుంది. మార్చిలో మున్సిపాలిటీలకు సంబంధించి పాలకవర్గాల పదవి కాలం ముగియనుంది. అయితే ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 లో ఉంది. అందుకే జనవరిలో ఎన్నికలు నిర్వహించాలని స్టేట్ ఎలక్షన్ కమిషన్ భావిస్తోంది.తక్షణం ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభిస్తే.. జనవరి నాటికి నిర్వహణ సాధ్యమవుతుందని ఎన్నికల కమిషన్భావిస్తోంది. అక్టోబర్ 15లోగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా ప్రచురించాలి. నవంబర్ 1 నుంచి 15లోగా ఎన్నికల అధికారుల నియామకాన్ని చేపట్టాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలి. డిసెంబర్ 15 లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి.. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్, అదే నెలలో ఫలితాలు ప్రకటించేలా చేయాలన్నది ఎన్నికల కమిషన్ ప్రణాళిక.మరోవైపు జూలైలో ఎంపీటీసీ/ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులు ఉన్నారు. అయితే అభివృద్ధి పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధుల విషయంలో పంచాయతీల్లో ఇబ్బందులు ఉన్నాయి. కొన్ని పంచాయతీల్లో పనులకు అవరోధాలు ఏర్పడుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు కావడంతో అడ్డుపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వీలైనంత త్వరగా కొత్త పాలకవర్గాలను తెచ్చి.. అభివృద్ధి పనులను పరుగులెత్తించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## పాఠాలు చెప్పాల్సిన పండితుడు?.

### పీకలదాకా తాగొచ్చాడు..ఇంకేముంది!..

కొమురం,పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన పంతులు.. పట్టపగలే పీకల దాకా తాగి పడిపోయాడు. చదువు చెప్పేవారు లేక పిల్లలంతా బిక్క మొహం వేశారు. ఈ ఘటన కొమురం భీమ్ జిల్లాలో చోటు చేసుకుంది.జైనూర్ మండలం సుకుదపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎస్జీటీ గీఆ పనిచేస్తున్న విలాస్ మద్యం సేవించి విధులకు హాజరయ్యాడు. తరగతి గదిలోకి వచ్చి పిల్లలకు చదువు చెప్పకుండా టేబుల్ దగ్గర పడిపోయాడు. ఇదంతా గమనించిన గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు విచారణ చేపట్టారు.దీంతో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు విచారణ చేపట్టారు. అధికారుల నివేదికతో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఎస్జీటీ విలాస్ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

## నారాయణపూర్ గ్రామంలో రైతు అవగాహన సదస్సు

చొప్పదండి , కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో మునరా ఆగ్రో టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సంస్థ ప్రతినిధి, కరీంనగర్ డెవలప్మెంట్ ఆఫీసర్ అఖిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పలు ఉపయోగకరమైన విషయాలను అవగాహన పరిచారు.అనంతరం డి.ఓ. అఖిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత యూరియా కొరత పరిస్థితుల్లో మునరా ఎంటెక్ రైతులకు సరైన ప్రత్యామ్నాయమని తెలిపారు.పంటలకు సమయానుకూలంగా పోషకాలు అందించడంలో ఈ ఉత్పత్తి ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. పంటల అభివృద్ధికి పోషకాలు ప్రాముఖ్యమని పోషకాలు భూమిలో సమృద్ధిగా ఉన్నప్పుడే పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు.ఈ రైతు సదస్సులో అధికారులు చెప్పిన సలహాలు,సూచనలు విన్న రైతులు ఈ సదస్సులో చురుకుగా పాల్గొని అధికారులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఈ రైతు అవగాహన సదస్సు వల్ల పంటలపై కొత్త విషయాలు తెలుసుకున్నామని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సదస్సు ను నిర్వహించిన నిర్వాహకులను,పంటలపై అవగాహన కల్పించిన అధికారులను రైతులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సహాయకులుగా గంగాధర జూనియర్ ఆగ్రోనామిస్ట్ మధుకర్ రెడ్డి, మరియు లింగయ్య ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మాచెర్ల భాస్కర్ గౌడ్, పలువురు సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## తొలి సీజన్‌లో ఛాంపియన్‌గా.. 8 టైటిళ్లతో టీమిండియా తిరుగులేని రికార్డు..!



యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఆసియా కప్ మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో ఎప్పటిలానే భారత జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఇప్పటికే ఎనిమిది టైటిళ్లతో రికార్డు నెలకొల్పిన టీమిండియా మరోసారి ట్రోఫీపై కన్నేసింది. ఈసారి టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్ జరుగుతున్నందున సూర్యకుమార్ యాదవ్ కప్ కొట్టడం ఖాయమంటున్నారు విశ్లేషకులు. ఈ నేపథ్యంలో ఆసియా జట్ల పాలిట సింహస్వప్నంలా మారిన టీమిండియా విజయ ప్రస్థానమిది.ఆసియా దేశాల మధ్య జరిగే ఈ కప్‌లో ఆదినుంచి భారత జట్టు తిరుగులేని రికార్డు కొనసాగిస్తోంది. ఆసియా వరల్డ్ కప్‌గా పేరొందిన ఈ టోర్నీ ఆరంభ సీజన్ (1984)లోనే ఛాంపియన్‌గా అవతరించింది టీమిండియా. ఆ తర్వాత కూడా తమ జోరు చూపిస్తూ ఏకంగా ఎనిమిసార్లు టైటిల్ విజేతగా నిలిచింది. ఇందులో ఏడు వన్డే ఫార్మాట్‌లో జరుగగా.. ఒకటి టీ20 ఫార్మాట్లో నిర్వహించారు. మొత్తంగా .. 1984, 1988, 1990/91, 1995, 2010, 2016, 2018, 2023లో ఛాంపియన్‌గా ట్రోఫీని అందుకుంది భారత్. శ్రీలంక జట్టు ఆరు ట్రోఫీలతో రెండో స్థానంలో ఉండగా.. పాకిస్థాన్ మూడుసార్లు మాత్రమే విజేత అయింది.ఆసియా దేశాలకు ప్రత్యేకంగా ఒక ట్రోఫీ ఉండాలనే ఉద్దేశంతో 1984లో ఆసియా కప్‌ను ప్రారంభించారు. ఆ ఏడాది ఈ ఈవెంట్‌కు యూఏఈ ఆతిథ్యం ఇవ్వగా మూడు జట్లు మాత్రమే పాల్గొన్నాయి. భారత్, శ్రీలంక, పాకిస్థాన్ టైటిల్ కోసం పోటీపడగా.. సునీల్ గవాస్కర్ నేతృత్వంలోని భారత్ ఫైనల్లో శ్రీలంకను 6 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. 1986లో దిలీప్ వెంగ్‌సర్కార్ కెప్టెన్సీలోని భారత్ దాయాది పాకిస్థాన్‌కు చెక్ పెట్టి రెండోసారి టైటిల్‌ను అందుకుంది.అజారుద్దీన్ నాయకత్వంలో 1990, 1995లో కప్‌ను తన్నుకుపోయింది టీమిండియా.2010లో ఎంఎస్ ధోనీ జట్టుకు ఆసియా కప్‌ను సాధించిపెట్టాడు. మళ్లీ.. మహీభాయ్ కెప్టెన్సీలోనే టీమిండియా 2016లో ఛాంపియన్‌గా నిలిచింది. అనంతరం 2018లో టీమిండియాకు ట్రోఫీ కట్టబెట్టిన రోహిత్ శర్మ.. 2023లోనూ టైటిల్ అందించాడు. దాంతో.. భారత్ ఖాతాలో ఎనిమిదో ఆసియా కప్ చేరింది.

## పాండ్యా బ్రదర్స్ గొప్ప మనసు.. గురుదక్షిణగా రూ. 80 లక్షల సాయం!

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్స్ హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యా గొప్ప మనసు చాటుకున్నారు. తమ చిన్ననాటి కోచ్ జితేంద్ర సింగ్‌కు గురుదక్షిణగా రూ. 80 లక్షల వరకు ఆర్థిక సాయం చేశారు. ఈ విషయాన్ని జితేంద్ర సింగ్ టీచర్స్ డే(సెప్టెంబర్ 5) సందర్భంగా మీడియాకు తెలియజేశారు. తన శిష్యుల గొప్ప మనసుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు.'హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యా 2018లో నా మొదటి సోదరి పెళ్లి సజావుగా జరిగేలా చూసుకున్నారు. పెళ్లికి ఆర్థిక సాయం చేశారు. గతేడాది ఫిబ్రవరి(2024)లో నా రెండో సోదరి పెళ్లి జరగ్గా.. కారు కొనుగోలు చేసేందుకు రూ. 20 లక్షలు సాయం చేశారు. 'నీ చెల్లి నాకు చెల్లినే. పెళ్లి ఖరారు కాగానే నాకు చెప్పు.'అని హార్దిక్ నాతో అన్నాడు. పెళ్లి గురించి చెప్పగానే కావాల్సిన ఏర్పాట్లను చేశాడు.'అని జితేంద్ర సింగ్ ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.2015లో ముంబై ఇండియన్స్ జట్టుతో హార్దిక్ పాండ్యా తన ఐపీఎల్ కెరీర్‌ను ప్రారంభించాడు. అప్పటి వరకు పాండ్యా బ్రదర్స్‌కు జితేంద్ర సింగ్ అండగా నిలిచాడు. అయితే హార్దిక్ ఐపీఎల్ ఆడుతున్న సమయంలో తన తల్లి తీవ్ర అస్వస్థతకు గురైందని జితేంద్ర సింగ్ గుర్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని హార్దిక్‌కు చెప్పలేదన్నారు.బ్రో అది ఆసియా కప్ 2025.. ఫ్యాషన్ షో కాదు! హార్దిక్ న్యూ లుక్‌పై పేలుతున్న సెటైర్స్!బ్రో అది ఆసియా కప్ 2025.. ఫ్యాషన్ షో కాదు! హార్దిక్ న్యూ లుక్‌పై పేలుతున్న సెటైర్స్!'హార్దిక్ ఏకాగ్రతను దెబ్బతీయడం ఇష్టం లేక నా తల్లి అనారోగ్యం గురించి అతనికి చెప్పలేదు. బరోడాకు తిరిగొచ్చిన తర్వాత నాకు ఏదో సమస్య ఉందని గ్రహించి ప్రశ్నించారు. అప్పుడు నా తల్లి అనారోగ్యానికి గురైందని చెప్పాను. అతను వెంటనే 'నా డబ్బంతా తీసుకొని ఆమె కోలుకునేలా చేయండి'అని అన్నాడు. ఇది అతని గొప్ప మనసుకు ఉదాహరణ. ఆస్ట్రేలియా 2015-26 పర్యటన తర్వాత హార్దిక్ పాండ్యా నాకు రూ.5-6 లక్షల ఖరీదైన కారును బహుమతిగా ఇచ్చాడు.భారత్ తరఫున అది అతనికి మొదటి పర్యటన. ఆర్థికంగా కూడా అంత బలంగా లేదు. అతని బహుమతికి నేను ఆశ్చర్యపోయాను. ముందుగా తీసుకోవడానికి ఒప్పుకోలేదు. కృనాల్ పాండ్యా నన్ను ఒప్పించాడు. ఆ వెంటనే మీ భద్రతను దృష్టిలో పెట్టుకొనే ఈ కారును బహుమతిగా ఇస్తున్నామని హార్దిక్ చెప్పాడు. బైక్ నడుపుతూ ప్రమాదానికి గురికావద్దని కారు కొనిస్తున్నామని తెలిపాడు. ఈ మాటలకు నేను భావోద్వేగానికి గురయ్యాను.2017, 2019 ఐపీఎల్‌లో ముంబై విజేతగా నిలిచిన తర్వాత కూడా హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యా ఆర్థిక సాయం చేశారు. ఐపీఎల్ 2025 విజయం తర్వాత కృనాల్ పాండ్యా కొత్త కారు కొనుక్కోమని రూ. 18 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఇప్పటి వరకు పాండ్యా బ్రదర్స్ రూ. 70-80 లక్షలు ఆర్థిక సాయం చేశారు. నా నేపథ్యం దిగువ మధ్యతరగతి కుటుంబం కాబట్టి వారి సాయం నాకు విలువైనది.హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యా వివాహాల సమయంలో నా జేబులో నుంచి రూపాయి ఖర్చు కాకుండా దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు. 2016లో హార్దిక్ పాండ్యా రూ. 2 లక్షల నైకీ ఉత్పత్తులను బహుమతిగా ఇచ్చాడు. నేను కొనుగోలు చేయలేని దుస్తులను కృనాల్ కొనిచ్చాడు. హార్దిక్,కృనాల్ పాండ్యా వంటి శిష్యులు నాకు ఉండటం అదృష్టంగా భావిస్తున్నా.'అని జితేంద్ర సింగ్ చెప్పుకొచ్చారు.




## వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో క్రికెట్ దిగ్గజం.. దేశం కోసం కాదు సుమా..!




ఐసీసీ నిర్వహించే వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలనుకుంటారు ఎవరైనా. కానీ, న్యూజిలాండ్ వెటరన్ రాస్ టేలర్ మాత్రం సొంత జట్టును కాదని పసికూనకు ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. అందుకోసం ఏకంగా వీడ్కోలు నిర్ణయం వెనక్కి తీసుకున్నాడీ వెటరన్ ప్లేయర్. మూడేళ్ల క్రితం అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన ఈ కివీస్ మాజీ సారథి టీ20 వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో ఆడనున్నాడు. తూర్పు ఆసియా ఫసిఫిక్ క్వాలిఫయర్‌లో పసికూన అయిన సమోవా జట్టు తరఫున బరిలోకి దిగనున్నాడు టేలర్. శుక్రవారం ఈ దిగ్గజ క్రికెటర్ సమోవా జెర్సీని చూపిస్తూ కెమెరాకు ఫోజిచ్చాడు.'వీడ్కోలు నిర్ణయం వెనక్కి తీసుకున్నా. నీలిరంగు జెర్సీ ధరించడంతో పాటు సమోవాకు ప్రాతినిధ్యం వహించడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. ఇది నా పునరాగమనం మాత్రమే కాదు నాకెంతో ఇష్టమైన ఆట ఆడేందుకు దక్కిన అవకాశం. మా సంస్కృతి, మా వారసత్వానికి ప్రతీక.. మా కుటుంబ మూలాలున్న దేశం జట్టుకు ఆడడం నిజంగా గొప్ప గౌరవం. రిటైర్మెంట్ తర్వాత కోచింగ్ ఇవ్వాలనుకున్నా. కానీ అనుకోకుండా ఆటగాడిగా అవకాశం రావడాన్ని నమ్మలేకపోతున్నా' అని టేలర్ వెల్లడించాడు. పొట్టి వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో సమోవా అక్టోబర్ 8న ఒమన్‌తో తలపడనుంది. అనంతరం పపువా న్యూ గినియా జట్టును ఢీకొట్టనుంది.టేలర్‌కు అతడి అమ్మ లొటే కారణంగానే సమోవా జట్టుకు ఆడే అవకాశం వచ్చింది. ఎందుకంటే.. ఆమె సమోవా వంశానికి చెందిన మహిళ. 2022లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన టేలర్.. మూడేళ్లు పూర్తి చేసుకున్నాడు. దాంతో, న్యూజిలాండ్ క్రికెట్ నిబంధనల ప్రకారం రిటైర్మెంట్ తర్వాత మూడేళ్లకు ఇతర జట్లకు ఆడే వీలుంటుంది. సో.. పసికూనకు ప్రాతినిధ్యం వహించే ఛాన్స్ కొట్టేశాడు టేలర్.ప్రపంచంలోని గ్రేటెస్ట్ బ్యాటర్లలో ఒకడైన టేలర్ న్యూజిలాండ్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ గెలుపొందిన జట్టులో సభ్యుడు. అతడు బ్లాక్ క్యాప్ జెర్సీతో 450 మ్యాచులు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 18,199 రన్స్ (టెస్టులు- 7,683, వన్డేలు ? 8,607, టీ20లు ? 1,909 పరుగులు) సాధించాడీ హిట్టర్.

## ఏడో వరల్డ్ కప్‌పై గురి.. ఆల్‌రౌండర్లతో వచ్చేస్తున్న ఆస్ట్రేలియా..!




ఐసీసీ టోర్నీల్లో తిరుగులేని ఆస్ట్రేలియా మరోసారి వన్డే వరల్డ్ కప్ లక్ష్యంగా సిద్ధమవుతోంది. ఇప్పటికే ఏడుసార్లు విజేతగా నిలిచిన ఆసీస్ పటిష్టమైన స్క్వాడ్‌తో భారత్‌కు వస్తోంది. అలీసా హేలీ కెప్టెన్‌గా శుక్రవారం సెలెక్టర్లు పదిహేను మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. ఎప్పటిలానే ఇప్పుడు కూడా మ్యాచ్ విన్నర్లు అయిన ఆల్‌రౌండర్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. గాయం నుంచి కోలుకున్న లెఫ్టార్మ్ స్పిన్నర్ సోఫీ మొలినెక్స్‌డార్సీ బ్రౌన్, జార్జియా వరేహమ్‌లను వరల్డ్ కప్ స్క్వాడ్‌లోకి తీసుకున్నారు.'వరల్డ్ కప్ స్క్వాడ్ ఎంపికలో మేము అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకున్నాం. భారత్, శ్రీలంకలో స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తారని తెలుసు. అందుకే.. సోఫీ మొలినెక్స్‌కు స్క్వాడ్‌లో చోటిచ్చాం. గాయం నుంచి కోలుకుంటున్న ఆమె వరల్డ్ కప్ వరకూ ఫిట్‌నెస్ సాధిస్తుందనే నమ్మకం మాకుంది అని ఆస్ట్రేలియా జాతీయ సెలెక్టర్ షాన్ ఫ్లెగ్లర్ వెల్లడించాడు.

## ప్రపంచకప్-2025కి జట్టును ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా

మహిళల వన్డే ప్రపంచకప్ ఈ ఏడాది భారత్, శ్రీలంకలో జరుగనుంది. ఈ మెగా ఈవెంట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 30వ తేదీన భారత్, శ్రీలంక మధ్య జరిగే మ్యాచ్‌తో ఈ టోర్నమెంట్ ప్రారంభంకానుంది. అయితే ఈ మెగా టోర్నీలో పాల్గొనే 15 మంది సభ్యులతో కూడిన జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఈ జట్టులో గత కొంతకాలంగా జట్టుకు దూరమైన అలిస్సా హీలీ తిరిగి చోటు దక్కించుకుంది. ఈ టోర్నమెంట్‌లో హీలీ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ఆమె ఇది మూడో ప్రపంచకప్ కావడం విశేషం. ఈ జట్టులో ఎల్లీస్ పెర్రీ, బెత్ మూనీ, యాష్ గార్డ్నర్, తహ్లియా మెక్‌గ్రాత్, మేగాన్ షుట్ వంటి స్టార్‌లకు



చోటు దక్కింది. తహ్లియా ఈ జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఉండనుంది.వీరితో పాటు స్టార్ స్పిన్నర్ సోఫీ మోలినెక్స్ తిరిగి జట్టులో చోటు దక్కించుకుంది. మోలినెక్స్‌తో పాటు.. అలానా కింగ్, జార్జియా వేర్‌హామ్‌లు స్పిన్ యూనిట్‌లో ఉన్నారు. దీంతో స్పిన్ విభాగం పటిష్టంగా మారింది. ఇక ఈ సిరీస్‌కి ముందు ఆస్ట్రేలియా భారత్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో కూడా ప్రపంచకప్‌కి ప్రకటించిన జట్టే ఆడుతుంది. వీరితో పాటు నికోల్ ఫాల్టమ్, చార్లీ నాట్ భారత్ సిరీస్‌లో తలపడతారు. ఆ తర్వాత తిరిగి తమ స్వదేశానికి చేరుకుంటారు. ఇక డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న ఆసీస్, ఆక్టోబర్ 1వ తేదీన న్యూజిలాండ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది.


# ఈ అనారోగ్య సమస్యలు ఉన్నవారు నెయ్యి అసలే తినొద్దు!



మనం తీసుకునే ఆహారంలో మన శరీరానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. అయితే అన్ని ఆహారాలు అందరికీ మేలు చేయవు. వారి శరీర తత్వాన్ని బట్టి, వారికి ఉన్న ఇతర అనారోగ్య సమస్యలను బట్టి కొన్ని ఆహారాలు మేలు చేస్తే, కొన్ని ఆహారాలు హాని చేస్తాయి. మన శరీరానికి, ఆరోగ్యానికి నెయ్యితో ఎన్నో లాభాలు ఉంటాయని చాలామంది డైటీషియన్లు చెబుతారు. నెయ్యిలో ఫుల్ పోషకాలు అయితే కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పనిసరిగా నెయ్యికి దూరంగా ఉండాలని కూడా హెచ్చరిస్తున్నారు. సహజంగా నెయ్యిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. నెయ్యిలో విటమిన్ ఏ, విటమిన్ డి, విటమిన్ ఈ, విటమిన్ కె, ఒమేగా త్రీ, ఒమేగా సిక్స్ ఫ్యాటీ ఆసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, బ్యూటీరిక్ యాసిడ్స్, లీనోలిక్ వంటి బోలెడు పోషకాలు ఉంటాయి. . ఇలా ట్రై చేస్తే చాలు..!" వీరు నెయ్యికి దూరంగా ఉండాలి అయితే ఈ పోషకాలు ఇది తీసుకున్న వారికి ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయని చెబుతారు. కానీ కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు నెయ్యి తినకూడదని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ముఖ్యంగా రక్తంలో షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు నెయ్యికి దూరంగా ఉండాలి. ఒకవేళ వారు తిన్నప్పటికీ చాలా మితంగా నెయ్యిని ఉపయోగించాలి. డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్నవారు నెయ్యి ఎంత తక్కువగా తింటే అంత మంచిది. ఈ సమస్య ఉంటే నెయ్యి తీసుకోకూడదు నెయ్యిలో ఉండే కొవ్వుల కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది. కనుక వీరు నెయ్యి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడేవారు నెయ్యికి దూరంగా ఉంటేనే మంచిది. నెయ్యిలో ఉండే సాచ్యురేటెడ్ కొవ్వులు మన శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మరింత పెంచే ప్రమాదం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో బాధపడే వారు కూడా నెయ్యిని ఎక్కువగా తీసుకోకూడదు. ఖనీలివతీవట ఃఎ ఈ సమస్యలుంటే నెయ్యి తినకూడదు గ్యాస్, ఎసిడిటీ, వికారం, అజీర్ణం వంటి సమస్యలతో బాధపడేవారు నెయ్యి ఎక్కువగా తీసుకుంటే కడుపునొప్పి వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇక లివర్ వ్యాధితో బాధపడే వారు కూడా నెయ్యికి దూరంగా ఉండాలి. లివర్ సిర్రోసిస్, హెపటైటిస్ రోగులు నెయ్యి పూర్తిగా మానేస్తే మంచిది. చాలామందికి మిల్క్ ప్రొడక్ట్స్ కు సంబంధించిన పదార్థాలు ఏమి తీసుకున్న రియాక్షన్ వస్తుంది. చర్మం పైన దద్దుర్లు, మంట, వాపు వంటి సమస్యలు వస్తాయి."'జమిలి' బిల్లుపై కాంగ్రెస్ నిర్ణయం ఇదే: సభలో రణరంగమే..!!" వీరికి నెయ్యితో డేంజర్.. జాగ్రత్త అలాంటివారు కూడా నెయ్యిని తీసుకోకుండా ఉంటేనే మంచిది. ఒబెసిటీతో బాధపడేవారు, గర్భిణీ మహిళలు, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు నెయ్యి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వీరు నెయ్యి తీసుకోకుండా ఉంటేనే మంచిది. ఒకవేళ ఈ సమస్యలతో బాధపడేవారు నెయ్యి తీసుకోవాలి అనుకుంటే వైద్యుల సలహాతో తీసుకోండి.

# మీరు ఎప్పుడైనా మసాజ్ చేయించుకున్నారా?

మన పూర్వీకులు తినే ఆహారం చాలా బలవర్ధకంగా ఉండేది. దీనివల్ల వారికి 70 నుంచి 80 సంవత్సరాల వయసు వచ్చినా చాలా దృఢంగా ఉండేవారు. కాలక్రమేణా జీవనశైలిలో మార్పు వచ్చింది. తినే ఆహారంలో మార్పులు చోటుచేసుకున్నాయి. రాగులు, జొన్నలు, సజ్జలు, చిరుధాన్యాలకు బదులుగా పిజ్జాలు, వేయించిన వస్తువుల్లాంటి ఫాస్ట్ ఫుడ్స్ కు అలవాటుపడ్డారు. అప్పటినుంచి ప్రజల ఆరోగ్యంలో మార్పు రావడం ప్రారంభమైంది. ఉద్యోగాలు కూడా ఎక్కువ సమయం కూర్చొని చేసేవే కావడంతో మరింత అనారోగ్య సమస్యలు పెరుగుతూనే ఉన్నాయి. ఇటువంటివారికి మసాజ్ అనేది మంచి థెరపీలా పనిచేస్తుంది. మసాజ్ చేయించుకోవడంవల్ల ఎన్ని ఉపయోగాలున్నాయో తెలుసుకుందాం. శారీరక ప్రయోజనాలు కండరాల నొప్పులు తగ్గుతాయి మసాజ్ చేయడం వల్ల కండరాలు రిలాక్స్ అవుతాయి, నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులతో బాధపడేవారికి ఇది చాలా ఉపయోగం. బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!" రక్తప్రసరణ మెరుగుపడుతుంది మసాజ్ చేయడం వల్ల రక్తనాళాలు వెడల్పు అవుతాయి, రక్తప్రసరణ మెరుగుపడుతుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్, పోషకాలు అందుతాయి.



రోగనిరోధక శక్తి పెరుగుతుంది మసాజ్ చేయడం వల్ల తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరిగి రోగనిరోధక శక్తి బలపడుతుంది. "పొట్లకాయ తిన్న వెంటనే గుడ్లు, పెరుగు తింటే ఏమవుతుంది?" ఒత్తిడి తగ్గుతుంది మసాజ్ చేయడం వల్ల కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ స్థాయి తగ్గి, మనసు ప్రశాంతంగా ఉంటుంది. నిద్ర మెరుగుపడుతుంది మసాజ్ చేయడం వల్ల శరీరం, మనస్సు రిలాక్స్ అవుతాయి, నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. గాయాలు త్వరగా మానతాయి మసాజ్ చేయడం వల్ల దెబ్బతిన్న కణజాలానికి రక్తప్రసరణ మెరుగుపడుతుంది. గాయాలు త్వరగా మానతాయి."అల్పాహారంగా మొలకెత్తిన గింజలను తింటున్నారా?" మానసిక ప్రయోజనాలు ఆందోళన, డిప్రెషన్ తగ్గుతాయి మసాజ్ చేయడం వల్ల ఎండార్ఫిన్లు విడుదలవుతాయి, ఇవి సహజ నొప్పి నివారణలు, మూడ్ బూస్టర్‌లుగా పనిచేస్తాయి. పట్ల అనుచిత వ్యాఖ్యలా..? అమిత్ షా క్షమాపణలు చెప్పాలంటున్న కాంగ్రెస్ । 5 మానసిక ప్రశాంతత లభిస్తుంది మసాజ్ చేయడం వల్ల మనస్సు రిలాక్స్ అవుతుంది, ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. ఏకాగ్రత పెరుగుతుంది మసాజ్ చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది, ఏకాగ్రత, పనితీరు మెరుగుపడతాయి. ఇతర ప్రయోజనాలు: చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది మసాజ్ చేయడం వల్ల చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. జుట్టు పెరుగుతుంది తలకు మసాజ్ చేయడం వల్ల జుట్టు కుదుళ్లకు రక్తప్రసరణ మెరుగుపడి జుట్టు పెరుగుతుంది. మసాజ్ రకాలు స్వీడిష్ మసాజ్ ంటలవతీబితిబవఎవనిబి ఇది అత్యంత సాధారణ రకం మసాజ్. కండరాలను రిలాక్స్ చేయడానికి, రక్తప్రసరణను మెరుగుపరచడానికి రూపొందించబడింది. డీప్ టిష్యూ మసాజ్ ఈ రకమైన మసాజ్ కండరాల లోతైన పొరలను లక్ష్యంగా చేసుకుంటుంది. ఇది దీర్ఘకాలిక నొప్పులు, కండరాల బిగుతుకు ఉపయోగపడుతుంది. హాట్ స్టోన్ మసాజ్ ఈ రకమైన మసాజ్‌లో వేడి రాళ్లను ఉపయోగిస్తారు. ఇది కండరాలను రిలాక్స్ చేయడానికి, ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. అరోమాథెరపీ మసాజ్ ఈ రకమైన మసాజ్‌లో ముఖ్యమైన నూనెలను ఉపయోగిస్తారు. ఇది విశ్రాంతిని ప్రోత్సహించడానికి, మూడ్‌ను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

# వాటర్ హీటర్ నీళ్ళతో స్నానం చేస్తున్నారా? అయితే తెలుసుకోండి!

చలికాలంలో దాదాపు అందరూ వేడి నీళ్లతోనే స్నానం చేయాలని భావిస్తారు. ఇక వేడి నీళ్లతో స్నానం చేయడం కోసం కొంతమంది వాటర్ హీటర్లను ఉపయోగిస్తారు. అయితే ఎలక్ట్రిక్ వాటర్ హీటర్ ను ఉపయోగించి నీళ్లను వేడి చేయడం వల్ల ఆ నీళ్లను స్నానం చేయడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎలక్ట్రిక్ హీటర్ తో కాగిన నీళ్ళు స్నానం చేస్తున్నారా? ఎలక్ట్రిక్ హీటర్ తో వేడెక్కిన నీళ్లను స్నానం చేయడం వలన మనకు అనేక చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉండవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాటర్ హీటర్ తో బాగా కాగిన నీళ్లను ఒంటిపై పోసుకోవడం వల్ల తలనొప్పి వంటి సమస్య వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.బిల్లుపై కాంగ్రెస్ నిర్ణయం ఇదే: సభలో రణరంగమే..!!" త్వరగా వృద్ధాప్యం.. చర్మానికి హాని వాటర్ హీటర్ వాడుతున్న సమయంలో కార్బన్ మోనాక్సైడ్ వంటి వాయువులు విడుదల కావడం వల్ల ఇది మన శరీరానికి హాని చేస్తుందని చెబుతున్నారు.వాటర్ హీటర్ తో కాగిన నీళ్లను స్నానం చేయడం వలన చిన్న వయసులోనే శరీరం పైన ముడతలు వచ్చే అవకాశం ఉంటుందని, వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయని హెచ్చరిస్తున్నారు. చర్మ సహజ పీహెచ్ కు దెబ్బ వాటర్ హీటర్ ను ఉపయోగించి వేడి చేసిన నీళ్లలో మన చర్మం యొక్క పీహెచ్ స్థాయిలను దెబ్బతీసే గుణాలు ఉంటాయని, వాటర్ హీటర్ తో వేడిచేసిన నీళ్లతో స్నానం చేయడం వల్ల చర్మం యొక్క సహజ పీహెచ్ సమతుల్యత పోతుందని చెబుతున్నారు. దీని కారణంగా చర్మసమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. వాటర్ హీటర్ తో కాగిన నీళ్లను స్నానం చేయడం వల్ల జుట్టు దెబ్బతింటుందని, జుట్టు పాడైపోతుందని చెబుతున్నారు. జుట్టుకు హాని.. వాటర్ హీటర్ తో జాగ్రత్త వాటర్ హీటర్ తో కాగిన నీళ్లను పోసుకుంటే జుట్టు పొడిగా, పెళుసుగా మారి ఎక్కువగా ఊడిపోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు . ఇక ఎలక్ట్రిక్ వాటర్ హీటర్ వినియోగించడం వల్ల కరెంట్ బిల్లు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని, ఎలక్ట్రిక్ వాటర్ హీటర్ ను జాగ్రత్తగా ఉపయోగించకపోతే అనవసరమైన ఇబ్బందులు వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.


# పొట్లకాయ తిన్న వెంటనే గుడ్లు, పెరుగు తింటే ఏమవుతుంది?




పొట్లకాయ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొన్ని ఆహారాలతో కలిపి పొట్లకాయను తినకూడదు. అలా తింటే జీర్ణ సమస్యలు, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పొట్లకాయ తింటున్నప్పుడు లేదా తిన్న తర్వాత తినకూడని ఆహారాలు ఏమిటో చూద్దాం: పాల ఉత్పత్తులు: పొట్లకాయ తిన్న వెంటనే పాలు, పెరుగు, మజ్జిగ వంటివి తీసుకోకూడదు. పొట్లకాయ త్వరగా జీర్ణమవుతుంది. కానీ పాలు, పాల ఉత్పత్తులు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. కనుక ఈ రెండూ కలిపి తింటే జీర్ణక్రియకు ఆటంకం కలిగి గ్యాస్, అజీర్ణం, కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా పొట్లకాయతో పెరుగు కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ంశ్రీబనీ ఖీవజీట "పరగడుపున నిమ్మరసం తాగే వారికి హెచ్చరిక!" సిట్రస్ పండ్లు: నిమ్మకాయ, నారింజ, ద్రాక్ష వంటి సిట్రస్ పండ్లు పొట్లకాయ తిన్న వెంటనే తినకూడదు. ఈ పండ్లలో ఆమ్ల గుణాలు ఎక్కువగా ఉండటం వల్ల పొట్లకాయ జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది. అసిడిటీ సమస్యలు వస్తాయి. మాంసం: పొట్లకాయ తిన్న తర్వాత మాంసం తినడం కూడా మంచిది కాదు. మాంసంలో ప్రోటీన్లు ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పొట్లకాయతో కలిపి మాంసం తింటే జీర్ణ వ్యవస్థపై ఒత్తిడి పెరిగి సమస్యలు వస్తాయి. కొబ్బరి: పొట్లకాయ , కొబ్బరి రెండూ చల్లని స్వభావాన్ని కలిగి ఉంటాయి. వీటిని కలిపి తింటే జీర్ణక్రియ మందగించే అవకాశం ఉంది. ఖీవఇనీఎఎవనిటవట బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!" తీపి పదార్థాలు: పొట్లకాయ తిన్న తర్వాత తీపి పదార్థాలు, ముఖ్యంగా చక్కెర ఎక్కువగా ఉండే స్వీట్లు, చాక్లెట్లు తినకూడదు. ఇవి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. ఖనీలివతీవట ఃఎ గుడ్లు, మాంసం: గుడ్లలో ప్రోటీన్లు, కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. గుడ్లు లేదా మాంసం వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను దీనితో కలపడం వల్ల కడుపులో నెమ్మదిగా జీర్ణమయ్యే అవకాశం ఉంటుంది. ఇవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పొట్లకాయ త్వరగా జీర్ణమవుతుంది. ఈ రెండూ కలిపి తింటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మసాలాలు: పొట్లకాయతో ఎక్కువగా మసాలాలు వేసిన ఆహారాలు తీసుకోకపోవడం మంచిది. మసాలాలు జీర్ణక్రియను ప్రభావితం చేస్తాయి. కనుక పొట్లకాయను తక్కువ మసాలా , సరైన చక్కటి ఆహారంతో తీసుకోవడం ఉత్తమం. దీనికి అనుకూలమైన పప్పులు లేదా దక్షిణాది సాంప్రదాయమైన వంటకాలతో తింటే మంచి ఫలితాలు పొందవచ్చు.'నల్ల జీలకర్రతో నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు.. తరచూ వాడితే!" అయితే ఈ ఆహారాలు అందరికీ ఒకే విధంగా పనిచేయకపోవచ్చు. కొందరికి ఎలాంటి సమస్యలు రాకపోవచ్చు. కానీ జీర్ణ సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. పొట్లకాయను ఆరోగ్యకరమైన ఆహారంతో కలిపి తీసుకుంటే దాని ప్రయోజనాలను పూర్తిగా పొందవచ్చు.

# రోజూ బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!

రోజూ బ్రేక్‌ఫాస్ట్ కోసం ఓట్స్ తినడం ఆరోగ్యానికి మంచిదని చాలామంది భావిస్తారు. ఇది నిజమే, ఓట్స్‌లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కానీ, ప్రతి ఆహారంలోనూ లాభాలతో పాటు కొన్ని నష్టాలు కూడా ఉంటాయి. రోజూ ఓట్స్ తినడం వల్ల కలిగే కొన్ని దుష్ప్రభావాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం: 1. పోషకాహార లోపం: ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీనివల్ల ఇతర పోషకాలు కలిగిన ఆహారాలు తీసుకోవడానికి ఆసక్తి చూపకపోవచ్చు. దీని ఫలితంగా శరీరానికి అవసరమైన ఇతర పోషకాలు అందక పోషకాహార లోపం ఏర్పడే అవకాశం ఉంది. ఓట్స్‌లో కొన్ని రకాల విటమిన్లు , ఖనిజాలు మాత్రమే ఉంటాయి. శరీరానికి అన్ని రకాల పోషకాలు అందాలంటే సమతుల్య ఆహారం తీసుకోవాలి. కేవలం ఓట్స్‌పైనే ఆధారపడటం మంచిది కాదు. ంశ్రీబనీ ఖీవజీట "పరగడుపున నిమ్మరసం తాగే వారికి హెచ్చరిక!" 2. జీర్ణ సమస్యలు: కొంతమందికి ఓట్స్‌లో ఉండే గ్లూటెన్ అనే ప్రొటీన్ వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం లేదా విరేచనాలు వంటి సమస్యలు కలగవచ్చు. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మొదటిసారి ఓట్స్ తినడం మొదలుపెట్టినప్పుడు కొందరికి జీర్ణ సమస్యలు వస్తాయి. శరీరం ఫైబర్‌కు అలవాటు పడే కొద్దీ ఈ సమస్య తగ్గిపోతుంది. 3. ఫైటిక్ యాసిడ్: ఓట్స్‌లో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కొన్ని ఖనిజాలను (కాల్షియం, ఐరన్, జింక్) శరీరం గ్రహించడాన్ని తగ్గిస్తుంది. రోజూ ఎక్కువగా ఓట్స్ తినేవారిలో ఖనిజాల లోపం వచ్చే అవకాశం ఉంది. ఓట్స్‌ను నానబెట్టి తినడం వల్ల ఫైటిక్ యాసిడ్ ప్రభావం కొంతవరకు తగ్గుతుంది. 4. కలుషితాలు: కొన్ని ఓట్స్ ఉత్పత్తులలో కలుషితాలు ఉండవచ్చు. ఇటీవల కొన్ని పరిశోధనలలో ఓట్స్‌లో క్లోర్‌మెక్వాట్ అనే రసాయనం ఉన్నట్లు గుర్తించారు. ఇది ఆరోగ్యానికి హానికరం. కాబట్టి, మంచి బ్రాండ్ ఓట్స్‌ను ఎంచుకోవడం ముఖ్యం. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "నల్ల జీలకర్రతో నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు.. తరచూ వాడితే!" 5. అధిక చక్కెర మరియు క్యాలరీలు: రెడీమేడ్ ఓట్స్ ప్యాకెట్లలో చక్కెర, కృత్రిమ రుచులు మరియు క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిని రోజూ తినడం వల్ల బరువు పెరగడం మరియు ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ప్లెయిన్ ఓట్స్ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. రుచి కోసం పండ్లు, నట్స్ వంటివి కలుపుకోవచ్చు. జాగ్రత్తలు: మంచి బ్రాండ్ ఓట్స్‌ను ఎంచుకోవాలి. ప్లెయిన్ ఓట్స్‌ను తీసుకోవడానికి ప్రయత్నించండి. ఓట్స్‌తో పాటు పండ్లు, గింజలు, కూరగాయలు, ప్రోటీన్ పుష్కలంగా ఉండే ఆహారాలు చేర్చడం అవసరం. ఓట్స్ ఆరోగ్యకరమైన ఆహారమే కానీ, దానిని రోజూ ఎక్కువగా తినడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలిగే అవకాశం ఉంది. కాబట్టి, మితంగా తింటూ, సమతుల్య ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండండి. జీర్ణ సమస్యలు ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలి.






# శర్వానంద్ సినిమా ఎక్కడిదాకా వచ్చింది..?



టాలెంటెడ్ హీరో శర్వానంద్ చివరి సినిమా మనమే కూడా బాక్సాఫీస్ దగ్గర అంత బాగా పర్ఫార్మ్ చేయలేదు. తను ఎంచుకునే కథలు డిఫరెంట్ గా ఉంటున్నా కూడా ఎందుకో శర్వానంద్ ఆడియన్స్ ని ఇంప్రెస్ చేయలేకపోతున్నాడు. ప్రస్తుతం శర్వానంద్ 3 సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ 3 సినిమాలతో అయినా తిరిగి హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తున్నాడు. శర్వానంద్ చేస్తున్న సినిమాకు నారి నారి నడుమమురారి అనే టైటిల్ పెట్టారు. ఆ సినిమాలో శర్వానంద్ కి జోడీగా సం యుక్త మీనన్, సాక్షి వైద్య నటిస్తున్నారు. రాం అబ్బరాజు డైరెక్షన్ లో ఈ సినిమా తెరకెక్కుతుంది. సంపత్ నంది ఒక క్రేజీ సినిమా.. శర్వానంద్ నెక్స్ట్ ఒక రేసింగ్ బ్యాక్ డ్రాప్ మూవీ చేస్తున్నాడు. ఆ సినిమాను అభిలాష్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఐతే ఆ సినిమా షూటింగ్ ఎక్కడిదాకా వచ్చింది అన్న అప్డేట్ అయితే బయటకు రాలేదు. ఇక శర్వానంద్న తో సంపత్ నంది ఒక క్రేజీ సినిమా చేస్తున్నాడు. పీరియాడిక మూవీగా రాబోతున్న ఈ సినిమాకు బోగి అనే టైటిల్ లాక్ చేశారు. మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ సినిమా రాబోతుంది. శర్వానంద్ కెరీర్ లో ఒక సూపర్ హిట్ సినిమా కోసం ఎదురుచూస్తున్నాడు. అందుకే రాబోతున్న 3 సినిమాల్లో 3 కూడా డిఫరెంట్ స్టోరీస్ తో డిఫరెంట్ జోనర్స్ ట్రై చేస్తున్నాడు. శర్వానంద్ ఫ్యామిలీ ఆడియన్స్ కోసం నారి నారి నడుమ మురారి వస్తుంది. ఇక రేసింగ్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న సినిమా తో అడ్వెంచర్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్ ని టార్గెట్ చేస్తున్నాడు. సంపత్ నంది బోగి సినిమాతో మాస్ యాక్షన్ అది కూడా పీరియాడికల్ కథ కాబట్టి సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుంది. తప్పకుండా ఈ సినిమాలు శర్వానంద్ కోరుకుంటున్న సూపర్ హిట్ అందిస్తాయనే అనిపిస్తుంది. యువ హీరోల్లో మాస్ స్టామినా ఉండి సరైన సక్సెస్ లు లేక కెరీర్ లో వెనకపడ్డాడు శర్వానంద్. అతనికి ఒక మంచి జోష్ ఇచ్చే హిట్ వస్తే తప్పకుండా శర్వా కెరీర్ ట్రాక్ ఎక్కే ఛాన్స్ ఉంటుంది. కథల ఎంపికలో కొత్తదనం కోరుకునే శర్వానంద్ రాబోతున్న సినిమాలతో కూడా తన మార్క్ స్పెషాలిటీ చూపించాలని ఫిక్స్ అయ్యాడు. అంతేకాదు శర్వానంద్ మాస్ క్యాలిబర్ ఏంటో చూపించేలా బోగిని అంచనాలకు మించి ఉండేలా చేస్తున్నారట. సంపత్ నంది కూడా ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ మెగా ఫోన్ పట్టుకుంటున్నాడు కాబట్టి సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని అంటున్నారు. శర్వానంద్ ఈ 3 సినిమాలు నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ప్లానింగ్ ఉ ంది. 2026 శర్వానంద్ కి బిగ్ ఇయర్ అని చెప్పొచ్చు. రాబోతున్న 3 సినిమాల్లో రెండు హిట్ అయినా కూడా శర్వా కెరీర్ మళ్లీ ఊపందుకున్నట్టే లెక్క.



# మూవీ రివ్యూ : ఘాటి

‘ఘాటి’ మూవీ రివ్యూ నటీనటులు: అనుష్క శెట్టి- విక్రమ్ ప్రభు- జగపతి బాబు- రవీంద్ర విజయ్- చైతన్యరావు- జిషుసేన్‌గుప్తా-లారిసాబోనెసి -జాన్‌విజయ్- రాజు సుందరం తదితరులు సంగీతం: సాగర్ నాగవెల్లి ఛాయాగ్రహణం: మనోజ్ రెడ్డి కాటసాని కథ: చింతకింది శ్రీనివాసరావు మాటలు: సాయిమాధవ్ బుర్రా నిర్మాతలు: రాజీవ్‌రెడ్డి- సాయిబాబు జాగర్లమూడి స్క్రీన్ ప్లే- దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి తొలి చిత్రం ‘గమ్యం’ నుంచి విభిన్నమైన దారిలో.. ఆలోచన రేకెత్తించే సినిమాలు చేస్తూ సాగిపోతున్న దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. ఇప్పుడతను అనుష్క ప్రధాన పాత్రలో రూపొందించిన ‘ఘాటి’తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరి ఇందులోనూ క్రిష్ ముద్ర కనిపించిందా? చాన్నాళ్ల తర్వాత తెరపై కనిపిస్తున్న అనుష్క మెప్పించిందా? తెలుసుకుందాం పదండి. కథ: శీలావతి (అనుష్క) ఆంధ్ర- ఒరిస్సా సరిహద్దుల్లో గంజాయి మోత కూలీలుగా పని చేసే కుటుంబాలున్న ఊరికి చెందిన అమ్మాయి. వీళ్లను ఘాటీలు అని పిలుస్తారు. ఆ ప్రాంతంలో పండే మేలిమి జాతి గంజాయి అయిన శీలావతి అనే రకం పేరునే ఆమెకు పెడతారు. శీలావతికి తన బావ దేశిరాజు (విక్రమ్ ప్రభు) అంటే ప్రాణం. అతడికీ ఆమె అంటే ఇష్టం. ఘాటీలుగా పని చేసే వీళ్లిద్దరూ.. ఒక అనూహ్య పరిణామం తర్వాత ఆ పని మానేస్తారు. శీలావతి బస్ కండక్టర్ అయితే.. దేశిరాజు ల్యాబ్ టెక్నీషియన్ అవుతాడు. ఈ ప్రాంతంలో శీలావతి రకం గంజాయి వ్యాపారాన్ని గుప్పెట్లో పెట్టుకున్న అన్నదమ్ములు కాష్టాల నాయుడు (రవీంద్ర విజయ్).. కుందుల నాయుడు (చైతన్యరావు) తమకు అడ్డొచ్చిన వాళ్లందరినీ అంతం చేస్తుంటారు. అలాంటి సమయంలో శీలావతి-దేశిరాజు.. వారికి ఎదురు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. మరి ఈ వైరం ఎందుకొచ్చింది.. దీని వల్ల శీలావతి-దేశిరాజుల జీవితాలు ఎలా మలుపు తిరిగాయి.. చివరికి ఈ పోరాటంలో ఎవరు గెలిచారు అన్నది మిగతా కథ. కథనం-విశ్లేషణ: స్టార్ హీరోలకు ఏమాత్రం తీసిపోని ఇమేజ్ ఉన్న అనుష్క లాంటి కథానాయిక.. క్రిష్ లాంటి గొప్ప అభిరుచి ఉన్న దర్శకుడు.. తెలుగు ప్రేక్షకులు ఇంతకుముందెన్నడూ చూడని ఒక కొత్త నేపథ్యం ఉన్న కథ.. ‘ఘాటి’ మంచి అనుభూతిని పంచడానికి కావాల్సిన సెటప్ అంతా చాలా బాగా కుదిరింది. కానీ మంచి కథ ఎంచుకుని.. ఆ కథను మరో స్థాయికి తీసుకెళ్లగల నటిని పెట్టుకున్న క్రిష్.. తన మార్కు రసవత్తర కథనాన్ని మాత్రం దానికి జోడించలేకపోయాడు. కథా నేపథ్యంలో ఉన్న కొత్తదనం కథనంలో.. సన్నివేశాల్లో లేకపోవడం.. అనుష్క స్టామినాను పూర్తిగా ఉపయోగించుకోలేకపోవడం.. ఒక దశ దాటాక ఒక రొటీన్ రివెంజ్ డ్రామాను చూస్తున్న ఫీలింగ్ కలగడంతో ‘ఘాటి’ ప్రత్యేకమైన సినిమాగా నిలవలేకపోయింది. అక్కడక్కడా కొన్ని మెరుపులున్నప్పటికీ.. ఓవరాల్ గా ‘ఘాటి’ అంచనాలను అందుకునే చిత్రం కాదు. ంటలవతీబితిబవఎవనిబి అనుష్క సినిమా అంటే.. ఆమె కోసమే థియేటర్లకు వస్తారు ప్రేక్షకులు. కానీ ఇందులో ఆమెకు జోడీగా నటించిన తమిళ నటుడు విక్రమ్ ప్రభు పాత్ర ఉన్నంత ప్రభావవంతంగా అనుష్క పాత్ర లేకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. విక్రమ్ పాత్ర కనిపించినంత వరకు అనుష్క పాత్రలో మెరుపులే లేకపోయాయి. మనకు పెద్దగా పరిచయం లేని నటుడు ఎంత మెరిస్తే ఏముంది.. అనుష్క నుంచి ఏదో ఆశించే ప్రేక్షకులు మాత్రం సరిగా పండని తన పాత్ర.. అసహజంగా అనిపించే తన లుక్స్.. సాధారణంగా అనిపించే తన పెర్ఫామెన్స్ చూసి నిరాశకు గురి కావాల్సిందే. ఇక్కడే ‘ఘాటి’ గాడి తప్పింది. ఏ కథను ఎంచుకున్నా.. దాని లోతుల్లోకి వెళ్లి ప్రేక్షకులనూ అంతే ఇన్వాల్వ్ చేయించే క్రిష్.. ఈసారి మాత్రం తన మార్కు చూపించలేకపోయాడు. కథ ఆరంభం బాగున్నా.. ఒక దశ దాటాక రొటీన్ టెంప్లేట్లోకి వెళ్లిపోయే ‘ఘాటి’.. తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తిని రేకెత్తించలేకపోయింది. ప్రేక్షకుల అంచనాలను దాటి కొత్తగా ఏమీ అందించలేకపోయింది. ఘాటి ఆరంభం మాత్రం ఆసక్తికరంగా ఉండి ఎన్నో ఆశలు రేకెత్తిస్తుంది. పశ్చిమ కనుమల్లో గంజాయి సాగు.. ఘాటీల సాయంతో వాటి రవాణా.. దీని ద్వారా జరిగే వందలు వేల కోట్ల వ్యాపారం చుట్టూ తిరిగే సన్నివేశాలు క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఆరంభ సన్నివేశాల తర్వాత కథనం కొంచెం నెమ్మదించినట్లు అనిపించినా.. ఇంటర్వెల్ ముంగిట ఓ అరగంట మంచి టెంపోతో సాగుతుంది. హీరో హీరోయిన్లు చేసే సీక్రెట్




మిషన్.. ఆ తర్వాత విలన్లతో వాళ్ల పోరాటం.. వాళ్లకు జరిగే అన్యాయం.. ఇలా విరామ సమయానికి ‘ఘాటి’ ఓ మోస్తరుగా అనిపిస్తుంది. కానీ ఆ తర్వాత మాత్రం క్రిష్ కథనంలో మ్యాజిక్ మిస్సయిపోయింది. హీరోయిన్ రివెంజ్.. రెవల్యూషనరీ మోడ్ లోకి వెళ్లిపోయాక ఏం జరుగుతుందో ఊహించడం కష్టమేమీ కాదు. యాక్షన్ ఎపిసోడ్ల వరకు బాగా అనిపించినా.. కొత్త సన్నివేశాలు లేక ‘ఘాటి’ ద్వితీయార్ధంలో భారంగా మారిపోతుంది. క్లైమాక్సులో కూడా పెద్దగా మెరుపులు లేకపోయాయి. ఇంటర్వెల్ ఎపిసోడ్లో మినహాయిస్తే బలమైన ఎమోషన్ లేకపోయింది సినిమాలో. అనుష్క పాత్రకు హీరోయిక్ ఎలివేషన్ ఇవ్వడానికి ద్వితీయార్ధంలో గట్టి ప్రయత్నం జరిగినా.. ప్రథమార్ధంలో ఆ పాత్రకు సరైన పునాది పడకపోవడం.. ఎమోషనల్ కనెక్ట్ మిస్ అవ్వడంతో ‘ఘాటి’ ప్రేక్షకులకు ఆశించిన అనుభూతినివ్వదు. కథా నేపథ్యంలో ఉన్న కొత్తదనం.. రెండు మూడు ఎపిసోడ్ల కోసం.. చాన్నాళ్ల తర్వాత అనుష్కను స్క్రీన్ మీద చూడడం కోసం అయితే ‘ఘాటి’పై ఒక లుక్కేయొచ్చు కానీ.. అనుష్క-క్రిష్ కలయికలో అద్భుతాలను ఆశిస్తే మాత్రం నిరాశ తప్పదు. నటీనటులు: అనుష్క అభిమానులకు ‘ఘాటి’ మిశ్రమానుభూతినే కలిగిస్తుంది. చాన్నాళ్ల తర్వాత ఆమెను తెరపై చూడడం సంతోషాన్నిచ్చినా.. తనలో మునుపటి ఛార్మ్ మిస్సవడం.. ఆమె ఇమేజ్ ను మ్యాచ్ చేసేంత పవర్ అందులో లేకపోవడం నిరాశ కలిగిస్తుంది. లుక్స్ పరంగా అనుష్కలో సహజత్వం కనిపించలేదు. ఒక్కో సన్నివేశంలో ఒక్కోలా కనిపించింది. ఆమె పెర్ఫామెన్స్ ఓకే అనిపిస్తం?ది. ఇంటర్వెల్ ఎపిసోడ్.. ద్వితీయార్ధంలో ఒక యాక్షన్ సీక్వెన్సులో అనుష్క మెప్పించింది. తమిళ నటుడు విక్రమ్ ప్రభు దేశిరాజు పాత్రలో మెరిశాడు. ఆ పాత్ర ఉన్నంత వరకు తన ప్రాధాన్యాన్ని బాగానే చాటుకుంది. విలన్ పాత్రల్లో చైతన్యరావు.. రవీంద్ర విజయ్ ఆకట్టుకున్నారు. ఐతే చైతన్య రావు బాగా చేసినప్పటికీ.. ఇప్పటిదాకా సాఫ్ట్ రోల్స్ లో చూడడం వల్ల అతను చేసిన కుందుల నాయుడు పాత్రలో డోస్ ఎక్కువైపోయినట్లు అనిపిస్తుంది. జగపతిబాబు పాత్ర.. నటన ఏమంత ప్రత్యేకంగా లేవు. ఆ క్యారెక్టర్ ఇరిటేటింగ్ గా అనిపిస్తుంది. జాన్ విజయ్ కూడా అంతే. జిషు సేన్ గుప్తా.. లారెసా బోనెసి.. హరీష్ పేరడి.. వీటీవీ గణేష్.. వీళ్లంతా మామూలే. సాంకేతిక వర్గం: కొత్త సంగీత దర్శకుడు సాగర్ నాగవెల్లి పాటల విషయంలో నిరాశ పరిచాడు. రోలింగ్ టైటిల్స్ తర్వాత వచ్చే ఘాటి టైటిల్ సాంగ్ లో ఉన్న ఊపు.. సినిమాలో ఉన్న వాటిలో లేదు. నేపథ్య సంగీతం అక్కడక్కడా ఎఫెక్టివ్ గా అనిపిస్తుంది. కొన్ని చోట్ల మాత్రం మరీ లౌడ్ గా సాగింది. మనోజ్ రెడ్డి కాటసాని ఛాయాగ్రహణం బాగుంది. పశ్చిమ కనుమల నేపథ్యంలో విజువల్స్ బాగున్నాయి. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. మంచి క్వాలిటీతో సినిమాను నిర్మించారు. సాయిమాధవ్ బుర్రా మాటలు బాగున్నాయి చింతకింది శ్రీనివాసరావు రాసిన కథ ఆసక్తి రేకెత్తించేదే. కానీ దానికి క్రిష్ తన మార్కు కథనం మాత్రం జోడించలేకపోయాడు. ఎప్పుడూ సటిల్ గా కథను నరేట్ చేస్తూ బలమైన భావోద్వేగాలతో మెప్పించే క్రిష్.. ఈసారి మాత్రం తనకు నప్పని లౌడ్ స్టయిల్లో కథనాన్ని నడిపించాడు. ఆయన్నుంచి ఆశించే కొత్తదనం కూడా మిస్సయింది

# 'అత్తరు సాయిబు'గా మంచు వారసుడు!



ఏడేళ్ల తర్వాత మంచు వారసుడు మనోజ్ కెరీర్ మళ్లీ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతుంది. వ్యక్తిగత కారణా లుగా ఇంతకాలం ఇండస్ట్రీకి దూరంగా ఉన్న మనోజ్ మళ్లీ గత వైభవాన్ని అందుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇప్పటికే ‘భైరవం‘ సినిమాతో కంబ్యాక్ అయ్యాడు. ఫలితం సంగతి పక్కన బెడితే? మంచు వారబ్బాయి మళ్లీ వచ్చాడు? అన్న ఆనందాన్ని ఇండస్ట్రీకి కలిగించాడు. త్వరలో ‘మిరాయ్‘ అనే పాన్ ఇండియా సినిమాతో అలరించడానికి రెడీ అవుతున్నాడు. తేజ సజ్జా హీరోగా నటించిన చిత్రంలో మనోజ్ విలన్ గా నటిస్తున్నాడు. మంచి కంబ్యాక్ చిత్రంగా: ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ప్రత్యేకించి మనోజ్ కూడా మంచి కంబ్యాక్ చిత్రంగా నిలుస్తుందని ఆశిస్తున్నాడు. ఈ విజయంతో తెలుగు ప్రేక్షకుల్లో మళ్లీ తలలో నాలుకలా మారుతాడని భావిస్తున్నాడు. అలాగే తానే హీరోగా ‘వాట్ ది ఫిష్‘ అనే మరో చిత్రం కూడా చేస్తున్నాడు. వాస్తవానికి ఈ సినిమా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ షూటింగ్ డిలే కారణంగా ఇంకా సెట్స్ లోనే ఉంది. ఏదీ ఏమైనా ఏడాది ముగింపుకల్లా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. క్యాచీ టైటిల్ తో క్రేజీగా: ఈ రెండు గాక ‘డేవిడ్ రెడ్డి‘, ‘రక్షక్‘ అనే మరో రెండు చిత్రాలు కూడా కమిట్ అయినట్లు తెలుస్తోంది. వీటితో పాటు ‘అత్తరు సాయిబు‘ అనే మరో చిత్రం కూడా రెడీ అవుతుందని తాజాగా మనోజ్ తెలిపాడు. ‘అత్తరు సాయిబు‘ అన్నది క్యాచీ టైటిల్. తెలుగింట ఈ పేరు ఎంతో ఫేమస్. ‘అత్తరు సాయిబు‘ పాట ఎంత ఫేమస్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికీ ఆ పాట చాలా చోట్ల మార్మోమ్రోగుతూనే ఉంటుంది. సరిగ్గా ఆ ఫేమస్ సాంగ్ నే మనోజ్ తన సినిమా టైటిల్ గా ఫిక్స్ చేయడం విశేషం. ఇలాంటి టైటిల్ తో సినిమా జనాల్లోకి సులభంగా వెళు ంది. మనోజ్ సీరియస్ యాక్షన్ పాత్రలే కాదు మంచి కామెడీ టైమింగ్ ఉన్న నటుడు కూడా. ఈ నేపథ్యంలో ‘అత్తరు సాయిబు‘ టైటిల్ తో ఓ హాస్యాస్పద చిత్రం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఇంకా చర్చల దశలోనే ఉంది. స్టోరీ లాక్ అయింది. కానీ ఈ చిత్రానికి దర్శకుడు ఎవరు? తదితర వివరాలు త్వరలో బయటకు రానున్నాయి. మొత్తానికి 2025 లో మంచు వారసుడు సినిమాల జోరు షురూ చేసినట్లే. ‘రాజు భాయ్’ నుంచి ‘ఒక్కడు మిగిలాడు’ వరకూ సినిమాలు చేసుకుంటూ వచ్చాడు. ఆ తర్వాతే మరో రెండు చితరాలు చేసి ఇండస్ట్రీకి దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో కంబ్యాక్ తో మనోజ్ మళ్లీ బిజీ అవ్వాలని అభిమానులు ఆశీస్తున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**